జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :121 పేజీలు 8 వెల : 5 మంగళవారం 27 జనవరి 2026









## భక్తులు మెచ్చిన ఇప్పపువ్వు లడ్డు

మేడారం జాతరలో భక్తులకు అందుబాటు

మార్కెట్‌లో మంచి డిమాండ్

లడ్డు విక్రయ స్టాల్స్ ప్రారంభం

గిరిజన మహిళలకు ఆర్థిక భరోసా



## పాలనలో సాంకేతికితతో పరిభారం తగ్గింపు

అధికారులతో సమీక్షించిన సీఎం చంద్రబాబు



అమరావతి: పాలనలో సాంకేతికతతో ఉద్యోగులపై పనిభారం తగ్గించాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఆర్టీజీఎస్‌పై ఆయన సమీక్ష నిర్వహించారు. సీఎస్ విజయానంద్, ఉన్నతాధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. 2026ను టెక్నాలజీ డ్రివెన్ డెసిషన్ మేకింగ్ ఏడాదిగా సీఎం ప్రకటించారు. ఉద్యోగులకు సమర్థత లేకపోతే.. శిక్షణ ఇచ్చి నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. సాంకేతికతతో పాలనలో చాలా సమస్యలు పరిష్కరించవచ్చన్నారు. దీనిని ఉద్యోగులు, అధికారులు విస్తృతంగా వాడుకునేలా చూడాలని పేర్కొన్నారు. ప్రభుత్వ సేవల్లోనూ ఏఐ పాత్ర పెరగాలని సూచించారు. ఏఐ వినియోగంతో ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. మన మిత్ర-వాట్సప్ గవర్నెన్స్‌తో 878 సేవలు పొందవచ్చని వివరించారు. సాంకేతికతతో గవర్నెన్స్‌లో చాలా సమస్యలు పరిష్కరించవచ్చని, సాంకేతికతను ఉద్యోగులు, అధికారులు విస్తృత స్థాయిలో వినియోగించుకునేలా ప్రోత్సహించేలా కోరారు. ఏఐ వినియోగించుకుని గ్రీవెన్స్‌లు సత్వరంగా పరిష్కరించాలని నిర్దేశించారు. ఇక డేటా డ్రివెన్ గవర్నెన్స్‌పై మరింత దృష్టి సారిస్తామని చెప్పారు. ఇప్పటివరకు 1.43 కోట్ల మంది ఈ సేవలను వినియోగించుకున్నారని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం వైద్యం, వ్యవసాయం, రెవెన్యూ, రహదారులు, ఆర్టీఏ, అగ్నిమాపక శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్షించారు.






## స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి

10 సూత్రాల ఆధారంగా కూటమి ప్రభుత్వం అడుగులు

సాంకేతికత పాలన కొత్త పుంతలు తొక్కుతోంది

ప్రజలకు మరింత చేరువగా ప్రభుత్వ సేవలు

సామాజి పెన్షన్లు, 3 సిటిండర్లతో పేదలకు అండ

రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం దృష్టి

అమరావతి గణతంత్ర వేడుకల్లో గవర్నర్ అబ్దుల్ నజీర్

తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రజల రాజధాని అమరావతిలో జాతీయ జెండాను ఎగురవేస్తున్నామన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మన రాష్టానిక్రి స్పష్టమైన దిశ లేకుండా నిలిచిపోయిందని పేర్కొన్నారు. దాంతో రాజధాని నిర్మాణం సైతం ఆగిపోయిందని గుర్తు చేశారు. ఆర్థిక విశ్వాసం దెబ్బతిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలే ? ప్రగతికి నిజమైన శిల్పులని అభివర్ణించారు. ప్రభుత్వ ప్రతి చర్య, ప్రతి సంస్కరణ, ప్రతి సమీక్ష ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతూ వృద్ధిని పునరుద్ధరించడానికే ఉద్దేశించబడిందని స్పష్టం చేశారు.




## దేశ భద్రతకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి

సురక్షిత నగరంగా నిలబెట్టడానికి పోలీసు శాఖ కృషి

గణతంత్ర వేడుకల్లో నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్



## 500 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణ

కాకినాడ: వివిఎస్ విద్యాసంస్థల్లో విద్యార్థులు 500 అడుగుల జాతీయ జెండాను ఆవిష్కరించారు. సోమవారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన 500 అడుగుల జాతీయ జెండా మండలంలో చూపరులందరినీ ఆకట్టుకుంది. భారీగా ఏర్పాటు చేసిన జాతీయ జెండాను వాకతిప్ప, కుతుకుడు మిల్లి, కొత్తపల్లి గ్రామం నుండి ఉప్పాడ రింగ్ రోడ్డు మీదగా ర్యాలీగా వెళ్లి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెండాను తిలకించేందుకు అనేకమంది ప్రజలు చూసి ఆనంద వ్యక్తం చేశారు. చీపురి వెంకటరమణ అనే టైలర్ వారం రోజులపాటు రాత్రి పగలు శ్రమించి ఈ జెండాను తయారు చేసినట్లు తెలిపారు. భారీ స్థాయిలో జాతీయ జెండాను ఏర్పాటు చేసినందుకు వీవీఎస్ విద్యాసంస్థల ఉపాధ్యాయులు, కరస్పాండెంట్ అనిశెట్టి కళఅష్ణారెడ్డి విద్యార్థులను అభినందించారు.




## తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో పెరిగిన ఇమేజ్

మూడు ఎకనమిక్ జోన్లుగా రాష్ట్ర విభజన

సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి

మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయింపు

26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ

ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందచేత

గణతంత్ర దినోత్సవంలో గవర్నర్ జిష్టుదేవ్ వర్మ

ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటికే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని వెల్లడించారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం.. 27 ఎకరాల్లో రూ.2వేల కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం చేపట్టిందని గవర్నర్ తెలిపారు.




## స్వాతంత్ర ఉద్యమ చరిత్ర లేని బిజెపి

ఉపాధిలో గాంధీ పేరును తొలగించారు

ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కిన ఘనత

గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరణలో పిసిసి చీఫ్




## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్రపాత

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొందపెట్టాలి

బిఆర్ఎస్‌లో చేరిన పలువురు చేవెళ్ల నేతలు

కార్యకర్తలకు కెటిఆర్ పిలుపు




## అంబరాన్నింటిన గణతంత్ర వేడుకులు

జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము

ఆకట్టుకున్న సైనిక శకట ప్రదర్శన

ప్రత్యేక ఆకర్శణగా ఆపరేషన్ సిందూర్ ఆయుధ వ్యవస్థలు

ముఖ్య అతిథులుగా ఆంటోనియో కోస్టా, ఉర్సులా వాన్‌డెర్ లేయెన్

యుద్ధ క్షేత్రంలో సైన్యాల మోహరింపును పోలినట్టు పరేడ్ నిర్వహించడం అతిథులు ఆశ్చర్యపోయేలా చేసింది. ఈ పరేడ్‌లో త్రివిధ దళాలకు చెందిన 6,050 సైనికులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో సాగిన ఆయుధ ప్రదర్శన భారత సైనిక పాటవాన్ని జగద్విదితం చేసింది.

ఉదయం

## అంబరాన్నింటిన గణతంత్ర వేడుకలు

న్యూఢిల్లీ: దేశ రాజధాని దిల్లీలో గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. ఉదయం 10.30 గంటలకు కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సైనిక దళాల కవాతు ప్రారంభమైంది. అపాచీతో పాటు ప్రచండ్ తేలికపాటి హెలికాప్టర్ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోరులో ధరించే దుస్తులతో అశ్వికదళం తొలిసారి ఈ పరేడ్‌లో పాల్గొంది. ఐరోపా సమాఖ్యకు చెందిన సైనిక విభాగం కూడా ప్రదర్శనలిచ్చింది. దేశ అభివృద్ధి ప్రస్థానం, సాంస్కృతిక వైవిధ్యం, సైనిక బలం, ఆపరేషన్ సిందూర్‌లో వాడిన ప్రధాన ఆయుధ వ్యవస్థలు వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకలను వీక్షించేందుకు వేలాది మంది విచ్చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నిర్వహించిన పరేడ్



భారత సైనిక శక్తి పాటవాన్ని సగర్వంగా చాటిచెప్పింది. ఆపరేషన్ సిందూర్‌లో వాడిన పలు ఆయుధ వ్యవస్థలను సైనిక దళాలు కర్తవ్యపథ్ వేదికగా అచ్చెరువొందేలా ప్రదర్శించాయి. ఈ కవాతులో తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మేషన్‌లో నిర్వహించిన కవాతు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. యుద్ధ క్షేత్రంలో సైన్యాల మోహరింపును పోలినట్టు పరేడ్ నిర్వహించడం అతిథులు ఆశ్చర్యపోయేలా చేసింది. ఈ పరేడ్‌లో త్రివిధ దళాలకు చెందిన 6,050 సైనికులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో సాగిన ఆయుధ ప్రదర్శన భారత సైనిక పాటవాన్ని జగద్విదితం చేసింది. ఈ వేడుకల సందర్భంగా నాలుగు ఎమ్ఐ-17 హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకగా నిలిచిన ఆకాశ్ ఆయుధ వ్యవస్థ, బ్రహ్మోస్ క్షిపణి ప్రదర్శన, 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం ఛేదించగలిగే సూర్యాస్త్ర రాకెట్ లాంఛర్ అతిథులను ఆకట్టుకున్నాయి. అర్జున్ యుద్ధ ట్యాంకు ప్రదర్శన కూడా ప్రత్యేక అట్రాక్షన్‌గా నిలిచింది. భారత్‌కు అత్యంత కీలకంగా మారిన ఎస్-400 క్షిపణి నిరోధక వ్యవస్థను కూడా ప్రదర్శించారు. అపాచీ, ప్రచండ్ హెలికాప్టర్లు, వివిధ యుద్ధ విమానాల గగనతల విన్యాసాలు మెప్పించాయి. డ్రోన్ ప్రదర్శన కూడా పరేడ్‌లో జనాలను అమితంగా ఆకట్టుకుంది. ఈ కవాతులో కొత్తగా ఏర్పడిన భైరవ్ లైట్ కమాండో బెటాలియన్ కూడా మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సైనిక కవాతుతో పాటు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల శకటాలు, కళా ప్రదర్శనలు దేశ సాంస్కృతిక వైవిధ్యతను చాటాయి. కేంద్ర ప్రభుత్వ విభాగాలకు చెందిన 30 శకటాలు దేశ ఖ్యాతిని ఇనుమడింపచేశాయి. ఈ వేడుకల్లో దేశం నలుమూలల నుంచి సుమారు 10 వేల మంది అతిథులు పరేడ్‌ను ప్రత్యక్షంగా వీక్షించారు.

## తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో పెరిగిన ఇమేజ్

హైదరాబాద్: భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత అని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని గవర్నర్ ఎగరవేశారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని.. ఈ డాక్యుమెంట్ హైదరాబాద్ ఇమేజ్‌ను మరింత పెంచుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని మూడు ఎకనమిక్ జోన్లుగా విభజించి, కీలక రంగాలకు ప్రత్యేకమైన జోన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయించినట్లు గవర్నర్ వెల్లడించారు. రైతులకు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, గతేడాది బతుకమ్మ వేడుకలు గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించాయని ఆయన పేర్కొన్నారు. 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు, ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందజేశామని గవర్నర్ తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని గర్వంగా చెప్పారు. భూ వివాదాలను పరిష్కరించేందుకు భూభారతి చట్టం తీసుకొచ్చామని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గ్రూప్-1, 2, 3 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని, ఇప్పటివరకు 62 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ఆయన తెలిపారు. ఐటిఐలను అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్లుగా మార్చి, తెలంగాణను గ్లోబల్ స్కిల్ హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని గవర్నర్ పేర్కొన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని గవర్నర్ తెలిపారు. బ్యాంకుల ద్వారా మహిళలకు రూ.40 వేల కోట్లు సమకూర్చామని, మహిళలను పెట్రోల్ బంక్‌లు, ఆర్టీసీ అ÷-దదె బస్సులకు ఓనర్లుగా చేశామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటికే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని వెల్లడించారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం.. 27 ఎకరాల్లో రూ.2వేల కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం చేపట్టిందని గవర్నర్ తెలిపారు. తెలంగాణలో 1.30 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రాష్ట్రంలో 3.35 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ చెప్పుకొచ్చారు. ప్రతి నియోజకవర్గానికి 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, చేనేత కార్మికులకు రూ.5లక్షల బీమా పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, హిల్ట్ పాలసీతో కాలుష్య పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తామని గవర్నర్ వెల్లడించారు. రిపబ్లిక్ డే వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. అమెరికా పర్యటనలో ఉండటంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే పరేడ్‌కు హాజరుకాలేదు. సీఎం రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే సందర్భంగా తెలంగాణ ప్రజలకు సోషల్ మీడియా ద్వారా సందేశమిచ్చారు. రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం ఆమోదించబడిన ఈ రోజును భారతదేశ చరిత్రలో ముఖ్యమైన సందర్భంగా సీఎం అభివర్ణించారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్రపాత

**హైదరాబాద్:** స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్రపాత పోషిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మహాభారతంలో ధృతరాష్ట్రుడికి ఏమీ కనిపించనట్లు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో సభాపతి అలానే వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని రాష్ట్ర ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో చేవెళ్ల నియోజకవర్గంలోని పలువురు బీజేపీ నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేటీఆర్. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు. రెండోసారి మోసపోతే.. మనం తప్పు చేసిన వాళ్లమవుతామని చెప్పారు. ఈసారి కేసీఆర్ సీఎం అయితే తెలంగాణలో మిగిలిన సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చేవెళ్లలో కాలె యాదయ్యను తన మనిషి అనుకుని కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ గెలిపించిన కొన్ని రోజులకే.. ఆయన కాంగ్రెస్ గూటికి వెళ్లాడంటూ మండిపడ్డారు. యాదయ్య పార్టీ మారినట్లు ఆధారాలున్నాయని.. ఆయనపై వేటు వేయాలని స్పీకర్‌ను కోరామన్నారు. కానీ యాదయ్య.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని స్పీకర్ అంటున్నారని పేర్కొన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, యాదయ్యలు చిన్ననాటి నుంచీ దోస్తులని.. వీరిద్దరూ ఒకే బండిపై తిరిగేవారని కేటీఆర్



చెప్పుకొచ్చారు.చేవెళ్లలో ఐదేళ్ల అబ్బాయిని అడిగినా.. కాలె యాదయ్య పార్టీ మారాడనే చెబుతారన్నారు. కానీ స్పీకర్ మాత్రం ఆయన బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని చెబుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు.. తాము పార్టీ మారామని చెప్పే దమ్ములేదని కేటీఆర్ అన్నారు.ఎన్నికల ప్రచార సమయంలో చేవెళ్లలో దళితులకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చాలా హామీలు ఇచ్చారని చెప్పారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. ప్రతీ దళిత కుటుంబానికి రూ.12 లక్షలు కాదు కదా.. కనీసం 12 పైసలు కూడా ఇవ్వలేదన్నారు. వృద్ధులకు పింఛన్లు పెంచుతామని చెప్పి మోసం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ అందరినీ కడుపులో పెట్టుకుని చూసేవారని వివరించారు. నాట్లు వేసే సమయంలో టింగ్ టింగ్‌మంటూ రైతుల అకౌంట్‌లలో రైతుబంధు పడేదంటూ ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై నిలదీస్తుంటే.. తమపై కేసులు పెట్టి బూతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. బూతులు తమకూ వచ్చున్న ఆయన.. మాట్లాడేందుకు సంస్కారం అడ్డొస్తోందన్నారు. ప్రజల దయతో తామంతా మంత్రులమయ్యామని కేటీఆర్ చెప్పారు.

## స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి

అమరావతి: స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వెల్లడించారు. 10 సూత్రాల ఆధారంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. సోమవారం రాజధాని అమరావతిలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ.. జీరో పావర్టీ, ఎన్టీఆర్ భరోసా ద్వారా పెన్షన్ అందించి పేదలకు అండగా ఏపీ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతికత పాలన కొత్త పుంతలు తొక్కుతోందన్నారు. సేవలను వేగవంతంగా, జీవనాన్ని సులభంగా, పరిపాలనను మరింత తెలివైనదిగా మార్చుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతి కార్యక్రమం వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం ఒక్కటే.. సేవల అందించడం మెరుగుపరచడం, ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేస్తుందన్నారు. దీపం 2.0 ద్వారా ఏడాదికి 3 ఎల్పీజీ సిలెండర్లను ప్రభుత్వం అందిస్తోందని వివరించారు. మహిళలు, ట్రాన్స్‌జెండర్ల కోసం ఉచిత బస్ ప్రయాణ సౌకర్యాన్ని స్త్రీ శక్తి పథకం ద్వారా అందిస్తోందని చెప్పారు. రూ.978 కోట్ల నిధులను ప్రధానమంత్రి స్వనిధి కోసం ఖర్చు చేశామని పేర్కొన్నారు. పది సూత్రాలు అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని వివరించారు. ఇక ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో సామాజిక పెన్షన్లు అత్యంత కీలకమైనవని అభివర్ణించారు. ప్రతి నెలా 63 లక్షల మందికిపైగా ప్రజలకు సామాజిక పెన్షన్లు అందిస్తున్నట్లు గుర్తు చేశారు గవర్నర్. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందన్నారు. అలాగే పాపులేషన్ మేనేజ్‌మెంట్‌పై ఈ ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు. నీటి భద్రత ప్రభుత్వ విధామని చెప్పారు. పోలవరంతో సహా అన్ని ప్రాజెక్ట్‌లు పూర్తి చేయడంపై ప్రభుత్వం ఇప్పటికే దృష్టి కేంద్రీకరించిందని చెప్పారు. పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌పై ఇతర రాష్ట్రాలకు ఇబ్బంది కలగకుండా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. రైతుల కోసం ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. అందుకోసం పొలం పిలుస్తోంది, రైతన్న మీ కోసం, తదితర కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తోందని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వివరించారు. నేటి గణతంత్ర వేడుక చరిత్రాత్మకమని అభివర్ణించారు. తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రజల రాజధాని అమరావతిలో జాతీయ జెండాను ఎగురవేస్తున్నామన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మన రాష్ట్రానికి స్పష్టమైన దిశ లేకుండా నిలిచిపోయిందని పేర్కొన్నారు. దాంతో రాజధాని నిర్మాణం సైతం ఆగిపోయిందని గుర్తు చేశారు. ఆర్థిక విశ్వాసం దెబ్బతిందన్నారు. ఆంధప్రదేశ్ ప్రజలే ? ప్రగతికి నిజమైన శిల్పులని అభివర్ణించారు. ప్రభుత్వ ప్రతి చర్య, ప్రతి సంస్కరణ, ప్రతి సమీక్ష ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతూ వృద్ధిని పునరుద్ధరించడానికే ఉద్దేశించబడిందని స్పష్టం చేశారు. ఈ ప్రయాణం సులభం కాదు.. దీనికి క్రమశిక్షణ, సహనశక్తి, సామూహిక లక్ష్యంపై అపారమైన విశ్వాసం అవసరమయ్యాయన్నారు. ఫలితాలు ఇప్పుడు స్పష్టంగా
కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రాజెక్టులు ముందుకు సాగుతున్నాయని.. సంస్థలు తిరిగి బలపడుతున్నాయని.. ప్రజల విశ్వాసం మళ్లీ స్థాపితమవుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. పునరుద్ధరణ మార్పు ప్రయాణం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. ఈ దిశను మరింత స్పష్టంగా ముందుకు తీసుకెళ్లేందుకు.. ఈ ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 కార్యాచరణను ఒక స్పష్టమైన దృష్టిలో స్థిరపరిచిందని చెప్పారు. భారత స్వాతంత్ర్య శతాబ్ది నాటికి, బలమైన, సమగ్ర, ప్రపంచ స్థాయిలో పోటీతత్వం గల రాష్ట్రంగా ఆంధప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా సుపరిపాలనకు పది సూత్రాలు.. పేదరికం లేని సమాజం, యువగళం, జనాభా నిర్వహణ – మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, అగ్రి టెక్, మౌలిక సదుపాయాలు, ఇంధనం, బ్రాండ్ ఏపీ, స్వచ్ఛాంధ్ర, స్మార్ట్ గవర్నెన్స్ లక్ష్యాలను జస్టిస్ అబ్దుల్ వివరించారు. ఈ పది మార్గదర్శక సూత్రాల ఆధారంగా సాధించిన పురోగతిని, రాష్ట్ర దిశను, గమ్యాన్ని నిర్వచిస్తున్న విజయాలను ప్రజల ముందుంచడం గర్వకారణమని గవర్నర్ అభివర్ణించారు.
అతి త్వరలోనే భారతదేశంలో తొలి క్వాంటం కంప్యూటర్‌ను అమరావతి క్వాంటం వ్యాలీలో ఏర్పాటు చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. శ్రీహరికోట పరిసర ప్రాంతాల్లో స్పేస్ సిటీ ఏర్పాటు ద్వారా అంతరిక్ష సాంకేతిక స్టార్టప్‌లు, తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తూ, ఆంధప్రదేశ్‌ను ఆవిష్కరణల అగ్రగామి కేంద్రంగా నిలబెడుతున్నామన్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ కృత్రిమ మేధ , బ్లాక్ చెయిన్ సాంకేతికతలను సమన్వయం చేస్తూ, పాలనలో పారదర్శకతను సామర్థ్యాన్ని మరింత పెంచుతోందని తెలిపారు. ఆరోగ్య రంగంలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, ఖచ్చితమైన వ్యాధి నిర్ధారణ కోసం ఏఐ ఆధారిత వైద్య నిర్ధారణ సేవలను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. వాట్సాప్‌లోనే 119 ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వచ్చాయని గుర్తు చేశారు. సర్టిఫికెట్లు పొందడం, సంక్షేమ పథకాల స్థితిని తెలుసుకోవడం, ఫిర్యాదులు నమోదు చేయటం తదితర అంశాలు ఇప్పుడు క్షణాల్లో సాధ్యమవుతున్నాయన్నారు. ఇప్పుడు పాలన ఒక మెసేజ్ దూరంలోనే ఉందని చమత్కరించారు. భారతదేశంలోనే డ్రోన్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ ఎదుగుతోందని చెప్పారు. కర్నూలు జిల్లా ఓర్వకల్‌లో 300 ఎకరాల విస్తీర్ణంలో డ్రోన్ సిటీ నిర్మాణం జరుగుతోందన్నారు. ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమాలు.. ఏపీని దేశంలో అగ్రస్థానంలో నిలబెట్టే దిశగా సాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

## దేశ భద్రతకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి



సురక్షిత నగరంగా నిలబెట్టడానికి పోలీసు శాఖ కృషి
గణతంత్ర వేడుకల్లో నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్

హైదరాబాద్: దేశ భద్రత కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌ను దేశంలోనే కాదు.. అంతర్జాతీయ స్థాయిలో సురక్షిత నగరంగా నిలబెట్టడానికి పోలీసు శాఖ కృషి చేస్తోందని సీపీ సజ్జనార్ తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవం
సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో భాగంగా పేట్లబురుజులోని కార్ హెడ్‌క్వార్టర్స్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన సీపీ.. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేడు అత్యంత పవిత్రమైనదని, స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. దేశ భద్రత కోసం వేలాది మంది పోలీసులు తమ ప్రాణాలను అర్పించారని పేర్కొన్నారు. ఇందుకోసం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని, ప్రజల భద్రతే తమ తొలి ప్రాధాన్యమని వివరించారు. పోలీసింగ్‌లో మానవీయ దృక్పథం ఉందన్న ఆయన.. విక్టిమ్, సిటిజన్ సెంట్రిక్ అప్రోచ్‌తో బాధితులకు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా బాధితుల ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు చేసే వ్యవస్థను దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో అమలు చేశామని గర్వంగా పేర్కొన్నారు.
మహిళలు, చిన్నారుల కేసుల్లో తక్షణ చర్యలు, 24/7 స్పందన ఉంటుందని తెలిపారు. యాప్ ద్వారా ప్రజల భద్రతను మరింత బలోపేతం చేస్తున్నామని సజ్జనార్ వివరించారు. కేసులు నమోదు చేయడమే కాదు.. బాధితులకు న్యాయం అందేవరకూ పోలీసులదే బాధ్యత అని స్పష్టం చేశారు. నేరాల నివారణెళి లక్ష్యంగా విధానాన్ని అనుసరిస్తున్నామన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో కఠిన చర్యలు తీసుకుంటున్నామని, అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ ద్వారా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సీపీ తెలిపారు. హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి చేశామని.. ప్రాణ రక్షణెళి ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు సీపీ. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై జీరో టాలరెన్స్ దిశగా కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రత్యేక నిఘా, వేగవంతమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల విశ్వాసమే పోలీసింగ్‌కు బలమని, శాంతి భద్రతల పరిరక్షణలో టెక్నాలజీ వినియోగాన్ని పెంచామని చెప్పారు. ప్రజల సహకారంతోనే సురక్షిత సమాజం సాధ్యమని ఆయన అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ విలువల పట్ల అందరూ నిబద్ధత చూపాలని తెలిపారు. చట్టం అందరికీ సమానమని, న్యాయం అందరి హక్కు అని సజ్జనార్ స్పష్టం చేశారు.

## భక్తులు మెచ్చిన ఇప్పపువ్వు లడ్డు

**ములుగు:** ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర తెలంగాణ కుంభమేళా గా పేరు ప్రఖ్యాతలు కీర్తి ప్రతిష్ఠ పొందిన మేడారం మహా జాతరలో మొట్టమొదటిసారిగా ప్రత్యేకంగా గిరిజన మహిళ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో తయారుచేసిన అత్యంత పోషకాలు కలిగిన ఇప్పపువ్వు లడ్డు మేడారం వచ్చే భక్తులకు అందుబాటులో ఉంది. ఇప్పపువ్వు లడ్డు తినడం ద్వారా అధిక ప్రయోజనాలు చేకూరుతాయని నిపుణులు చెప్తున్నారు. జీర్ణ క్రియ మెరుగుపడడం రోగ నిరోధక శక్తిని పెంచడం గుండె కొలెస్ట్రాల్ తగ్గించడం అధిక శక్తిని పొందడం బరువు నియంత్రణ తో పాటు డయాబెటిస్ తగ్గించడంలో ఎంతగానో ఉపయోగప డుతుందని చెప్తున్నారు పూర్వకాలంలో ఆదివాసి గిరిజనులు ఇప్పపువ్వును అనేక వ్యాధులకు ముందుగా ఉపయోగించేవారు అని ఇప్పటికీ గుత్తి కోయ గూడాలలో వారి పిల్లలకు ఇప్పపువ్వు కుడుములు లడ్డూలు తినిపియడం ద్వారా పిల్లలు పౌష్టికంగా బలంగా ఉంటారని గిరిజనులు చెప్తున్నారు. గర్భిణీ స్త్రీలు ఇప్పపు లడ్డు తినడం ద్వారా ఎంతో మేలు జరుగుతుందని కూడా చెప్తున్నారు. ఇందులో ఉండే ఫైబర్ విటమిన్లు ఖనిజాలు పోషకాలు గర్భిణీ స్త్రీలకు ఎంతగానో మేలు చేస్తుందని పుట్టబోయే బిడ్డ ఆరోగ్యకరంగా జన్మిస్తారని చెప్తున్నారు. గిరిజన మహిళలకు ఆర్థిక భరోసా అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుంది దానిలో భాగంగానే ఇప్పపువ్వు లడ్డు తయారీ ద్వారా గిరిజన మహిళలకు ఆర్థిక భరోసా లభిస్తుంది. తెలంగాణ సమగ్ర జీవనోపాధి కార్యక్రమం ద్వారా గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం ద్వారా 12 మంది గిరిజన మహిళలతో ప్రత్యేకంగా సమ్మక్క సారలమ్మ మహిళ రైతు ఉత్పత్తుల సంఘం ఏర్పాటుచేసి వీరికి రాష్ట్ర గవర్నర్ దత్తత గ్రామం కొండపర్తి గ్రామంలో ఉట్నూర్ ఐటిడిఏ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం ఇప్పపువ్వు లడ్డు తయారీ మరియు క్రయ విక్రయాల గురించి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి శిక్షణ అందించారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామం లో ఇప్పపువ్వు లడ్డు తయారీ యూనిట్ ను ప్రారంభించడం జరిగింది. ఈసం మంగవేణి, ఇర్ప మంజుల , ఇర్ప మౌనిక,ఈసం సాంబలక్ష్మి, ఈసం వరలక్ష్మి వీరి ఆధ్వర్యంలో సమ్మక్క సారలమ్మ మహిళ రైతు ఉత్పత్తుల సంఘం ఏర్పాటు చేసి ఎంఎస్ఎమ్ఈ లో రిజిస్ట్రేషన్ చేసి ప్రత్యేకంగా ఫుడ్ లైసెన్స్ కూడా తీసుకోవడం జరిగింది. కన్నేపల్లి గ్రామం నుంచి చెరుప నాగమణి, గొండి అనురాధ, గొండి మాణిక్యం, గొండి స్వరూప వీరి ఆధ్వర్యంలో సార్ వాళ్ళ అమ్మ ఫుడ్ ప్రొడక్ట్స్ కూడా ఫుడ్ లైసెన్స్ పొందడం జరిగింది. మేడారం మహా జాతర వేదికగా జనవరి 13వ తేదీన ఇప్పపువ్వు లడ్డు స్టాల్స్ లను మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు సుమారుగా 3 లక్షల రూపాయల వ్యాపారం జరిగిందని నిర్వాహకులు చెప్తున్నారు .ప్రారంభించిన నాటి నుంచి భక్తుల నుంచి ఇప్ప పువ్వు లడ్డుకు మంచి ఆదరణ లభించడంతోపాటు మార్కెట్లో మంచి డిమాండ్ కూడా నెలకొంది. ఈనెల 18వ తేదీన జరిగిన మంత్రుల క్యాబినెట్ సమావేశంలో ఇప్పపువ్వు లడ్డులను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులతో పాటు అధికారులకు పంపిణీ చేశారు. మేడారం వచ్చే భక్తులకు జాతర పరిసరాలలో పది స్టాల్స్ ఏర్పాటు చేశామని ఒక బాక్స్ లో 250 గ్రాములతో 150 రూపాయలకు అందుబాటులో ఉంటుందని , మాకు సహకరిస్తున్న స్థానిక మంత్రి అనసూయ సీతక్కకి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గారికి, డి ఆర్ డి ఏ అధికారులకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నారు. ఇప్పపువ్వు లడ్డు ద్వారా ఎన్నో ప్రయోజనాలు చేకూరుతున్నాయని లడ్డు రుచి కూడా అమోఘంగా ఉందని గర్భిణీ స్త్రీలు ఎంతగానో ఉపయోగిస్తున్నారని కొనుగోలుదారులు చెప్తున్నారు.

## స్వాతంత్ర ఉద్యమ చరిత్ర లేని బిజెపి

హైదరాబాద్: స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనని పెద్దలు 2014 నుంచి అధికారంలోకి వచ్చారని, వారు రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మర్శించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ అధ్యక్షుడు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ పేరును తొలగించాలని మన్రేగా పథకాన్ని రద్దు చేస్తున్నారని.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చిత్రాలు కనిపిస్తాయని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. 2014 వరకు యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను తొలగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్నారని, లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్నారని, కులాలు- మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని మహేష్ గౌడ్ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో ఆర్థిక విధ్వంసం జరిగిందని... సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. కుల సర్వేతో యావత్ రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని తెలిపారు. బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. కులగణన బిల్లులను బీజేపీ అడ్డుకుంటోందని, బీజేపీ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని టీపీసీసీ చీఫ్ కోరారు. మహాత్ముడి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య పోరాటం విజయవంతమైందని, ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని అంబేద్కర్ రాశారన్నారు. మహాత్మా గాంధీ కలలు నెరవేర్చే దూరదృష్టి ఉన్న వ్యక్తి నెహ్రూ అని ప్రశంసించారు. ఐరన్ లేడీ ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ దేశానికి గట్టి పునాదులు వేశారని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డాక్టర్ అజారుద్దీన్, షబ్బీర్ అలీ సహా వీహెచ్, దానం నాగేందర్, సంపత్, కోదండరాం, బెల్లయ్య నాయక్, చిన్నారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగం

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్

అమరావతి: భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులను, న్యాయం, స్వేచ్ఛను అందించిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. సోదర భావంతో ఐక్యతను చాటుదాం, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి పాటుపడదాం' అని పేర్కొన్నారు.
గణతంత్ర దినోత్సవం సందర్భంగా.. రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. 'దేశభక్తి స్ఫూర్తి, జాతీయ గర్వంతో నిండిన గణతంత్ర దినోత్సవం మన అద్భుతమైన చరిత్రను గుర్తు చేస్తుంది. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలు ఎల్లప్పుడూ మనల్ని నడిపిస్తాయన్నారు. స్వేచ్ఛను ఆస్వాదిద్దామని.. కానీ దాని కోసం చేసిన త్యాగాలను ఎప్పటికీ మర్చిపోవద్దని ఆయన సూచించారు. గణతంత్ర దినోత్సవ స్ఫూర్తితో వికసిత్ భారత్, వికసిత్ ఆంధప్రదేశ్ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని, నవ భారతావనిలో భాగస్వామ్యం కావాలని మంత్రి దుర్గేశ్ పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను కాపాడాలని, ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడాలని ఆయన ఆకాంక్షించారు. 'మన దేశం మన గర్వం. భారత రాజ్యాంగం మనకు ప్రసాదించిన హక్కులను కాపాడుతూ, గౌరవిస్తూ బాధ్యత గల పౌరులుగా మెలగాలి. మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ.. శాంతి, సౌభాగ్యాల భారతావని కోసం మనమంతా పునరంకితమవుదాం. గణతంత్ర భారతాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు అహర్నిశలు కృషి చేద్దాం' అని మంత్రి పిలుపునిచ్చారు.

## అమరావతిలో తొలిసారిగా జెండా వందనం

ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మైదానంలో పరేడ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో తొలిసారిగా 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జాతీయ జెండాను ఎగరవేశారు. హైకోర్టు సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మైదానంలో ఈ వేడుకలు నిర్వహించారు. రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితోపాటు ఆయన సతీమణి నారా భువనేశ్వరి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు, పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు. జెండా ఆవిష్కరణ అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ స్వీకరించారు. ఏడాది వేడుకల్లో 22 అలంకృత శకటాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వందేమాతరం, పది సూత్రాల మిషన్, అటవీ శాఖ, ఇరిగేషన్ శాఖ, పాఠశాల విద్య, వ్యవసాయ శాఖ, సీఆర్‌డీఏ తదితర విభాగాల శకటాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతో రూపొందించిన శకటాలను ప్రదర్శించారు. ఈ వేడుకలకు అమరావతి రైతులు, స్థానికులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఆత్మకూరు కామ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఘనతంత్ర వేడుకలు

**ఆత్మకూరు ఉదయం న్యూస్**



ఈరోజు గణతంత్ర దినోత్సవ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆత్మకూరు నందు జెండా వందనం డాక్టర్ రాయుడు గారు నిర్వహించినారు ఈ కార్యక్రమం నందు డాక్టర్ లక్ష్మీప్రసన్న జనరల్ సర్జరీ, డాక్టర్ మస్తాన్ వలి, డాక్టర్ చిరంజీవి రెడ్డి డాక్టర్ రమేష్ అనుస్తిసియా డాక్టర్ సువాసిని డెంటల్ అసిస్టెంట్ సర్జన్, కల్లూరి పెద్ద మస్తానయ్య సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ సౌజన్య రాణి సీనియర్ ల్యాబ్ సూపర్వైజర్, నర్సింగ్ ఆఫీసర్స్ రాఘవ రెహనా మానస రజియా మరియు స్టాఫ్ అందరు పాల్గొనడం జరిగినది ఈ సందర్భంగా ఉత్తమ అవార్డ్స్ డాక్టర్ రాయుడు గారి చేతుల మీదుగా డాక్టర్ మస్తాన్ వలి సివిల్ అసిస్టెంట్ సర్జన్, కల్లూరి పెద్ద మస్తానయ్య సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్, జూనియర్ అసిస్టెంట్ ఎం కిరణ్ కుమార్ నర్సింగ్ ఆఫీసర్ ఎం రాఘవ కృష్ణ, సయ్యద్ రెహనా, ఫార్మసీ ఆఫీసర్ ఎల్లమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ కే ప్రసాద్, జిడిఏ కే తుఫాన్ కుమార్, ఎం రాజశేఖర్, పోస్ట్ మార్టం అసిస్టెంట్ మద్దిలేటి, ఎస్ ఎస్ కే మేనేజర్ జెబి ఉల్లా సెక్యూరిటీ శివయ్య, శానిటేషన్ వింగ్ కుమారి గార్లకు ఉత్తమ అవార్డులు అందడం జరిగినది . ఈ కార్యక్రమం నందు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఉద్యోగులందరూ, ఆత్మకూరు ప్రజలు పాల్గొనడం జరిగినది

## పెద్ద గూడెం తాండ నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన...

**వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి**

**ఉదయం న్యూస్ వనపర్తి**



వనపర్తి మండలం పెద్దగూడెం తండా రూ. 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని సోమవారం వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేనరెడ్డి ప్రారంభించారుఈ సందర్భంగా ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా ఎన్నుకోబడ్డ శ్రీ వాళ్య నాయక్ ని సర్పంచ్ చాంబర్లో శాలువాలు పూలమాలలతో సత్కరించి సన్మానించారుగ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు పనిచేయాలని, పార్టీలకు అతీతంగా వ్యవహరించాలని వారు సూచించారు గ్రామాభివృద్ధికి కావలసిన పనుల మంజూరిలో ఎల్లవేళలా సహకరిస్తామని ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వారు కోరారుకార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, మండలాధ్యక్షుడు రవి కిరణ్, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మార్కెట్ మాజీ అధ్యక్షులు ఎత్తం రవి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు: జాతీయ జెండాను ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్ ఘనంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కమిషనర్ ఎస్ రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ.

దేశ సార్వభౌమాధికారాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడటంలో ప్రతి పోలీస్ అధికారి అంకితభావంతో పనిచేయాలని,

ప్రజల భద్రతే లక్ష్యంగా, శాంతిభద్రతల పరిరక్షణలో సాంకేతికతను జోడించి ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

రాజ్యాంగం కల్పించిన హక్కులు మరియు బాధ్యతలను స్మరించుకుంటూ, విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు.

పరేడ్ గ్రౌండ్?లో వేడుకలు:కార్యాలయంలో జెండా ఆవిష్కరణ అనంతరం, కమిషనర్ పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్?లో జరిగిన ప్రధాన గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు. అక్కడ పోలీసు దళాల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ కె. హైమవతి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పలువురు అధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ కె.హైమవతి కమిషనర్ చేత ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ వేడుకల్లో అదనపు డీసీపీ ఎ ఆర్. సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు, ఇన్స్పెక్టర్ లు,ఎస్ ఐలు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిత్య శుద్ధిపేట లో విద్యార్థుల భాగస్వామ్యం కావాలి:

**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



సిద్దిపేట శుద్ధిపేట గా నిత్యం పేరుగాంచాలి తరగతి గది పాఠాలే కాదు మంచి పిట్ నెస్ సామజిక చైతన్యం కలిగివుండాలి.

ర్యాంక్ లు..మార్కుల కొరకు చదువు కాదు అన్నింట్లో ముందుండాలి.

ఒక డాక్టర్. ఒక ఇంజనీర్ మాత్రమే కాదు అన్ని రంగాల్లో పోటీ పడాలి

చదువు తో పాటు, ఆరోగ్యం సామాజిక బాధ్యత పై అవగాహన కల్పిస్తున్న క్రాంతి స్కూల్ కు అభినందనలు.

క్రాంతి స్కూల్ లో జరిగిన గణతంత్ర వేడుకల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు.

హరీష్ రావు మాట్లాడుతూ. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలు అయిన రోజు గణతంత్ర దినోత్సవం గా జరుపుకుంటామన్నారు. రాజ్యాంగం లో అందరికి సమాన హక్కులు అని వ్రాసారు మార్కులు ర్యాంక్ ల కోసమే చదువు కాదు సామజిక స్పృహ,పిట్ నెస్ ఆరోగ్యం వైపు కూడా అడుగులు వెయ్యాలి అందుకు క్రాంతి స్కూల్ ముందు వరుసలో ఉందన్నారు.

అందరు డాక్టర్ లు ఇంజనీర్ లు కావాలి అని మాత్రమే కాదు అనేక రంగాల్లో అనేక అవకాశాలు ఉన్నాయి. కలలు కనండి ఆ కలలు నిజం చేసుకొని మంచి లక్ష్యాన్ని ఎంచుకోవాలన్నారు. సిద్దిపేట స్వచ్ తలో మేటి అని సిద్దిపేట నిత్యం శుద్ధి పేట గా వెలుగొందాలన్నారు. అందుకు విద్యార్థులుగా మీరు మీ మిత్రులకు మీ తల్లితండ్రులకు తెలియజేయాలన్నారు. సిద్దిపేట ఆరోగ్యం వైపు ఆకు పచ్చ వైపు అభివృద్ధి వైపు తీసుకెళ్ళామాని చెప్పారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన: మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్


**హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా నిర్వహించుకునే గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్మ చెరువుకు పునర్జీవనం

**ఉదయం న్యూస్ వనపర్తి**



రూ.3 కోట్ల 14 లక్షల 50 వేల రూపాయలతో పనుల ప్రారంభంమీూా మేఘారెడ్డి వనపర్తి పట్టణ కలుషిత నీటితో పూర్తిగా కలుషితమైపోయిన అమ్మ చెరువుకు పునర్జీవనం పోసేందుకు అమృత్ 2.0 పథకం ద్వారా 3 కోట్ల 14 లక్షల 60 వేల రూపాయలను కేటాయించినట్లు వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి తెలిపారుఈ సందర్భంగా సోమవారం అమ్మ చెరువు పునర్జీవ పనులకు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి శంకుస్థాపన చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ చెరువు పూర్తిగా కలుస్తమైపోయిందని చెరువును పూర్వకాలం మాదిరిగా పూర్తిస్థాయిలో స్వచ్ఛమైన వర్షపు నీరు నిలువ ఉండేలాగా పునరుద్ధరణ చేస్తామని వారు పేర్కొన్నారువనపర్తి పట్టణం నుంచి వచ్చే కలుషిత నీటిని చెరువులో కలవకుండా దారి మళ్లించి చెరువును పరిరక్షించనున్నట్లు వారు పేర్కొన్నారుకార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జాతీయ గణతంత్ర దినోత్సవం.

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



అజీం బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో 77 వ జాతీయ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల కరస్పాండెంట్ వీ ూ అన్సర్ బాష గారు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత గురించి తెలపడం జరిగింది. స్వాతంత్ర్యం వచ్చిన సమయం నాటికి భారత రాజ్యాంగం అమలులోకి రాలేదు. అప్పటికి రాజ్యాంగ అధిపతి అయిన రాష్ట్రపతి పదవి చేపట్టలేదు, దీనితో రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26 వ తేదీన రాజ్యాంగ అధిపతి అయిన రాష్ట్రపతి గణతంత్ర దినోత్సవం నాడు జెండాను ఆవిష్కరిస్తారని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు షబ్బీర్ అహమ్మద్ గారు మాట్లాడుతూ రాజ్యాంగ ప్రవేశిక భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక ప్రజాస్వామ్య , గణతంత్ర దేశంగా అభివర్ణించారు. నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా సమానత్వం, ప్రజాస్వామ్యం వంటి ఉత్తమ ఆదర్శాలను, పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని... అంతస్తుల్లోనూ, అవకాశాల్లోనూ సమానత్వాన్ని, ప్రాథమిక హక్కులను మన రాజ్యాంగ నిర్మాతలు మనకు అందించారని, అలాంటి మహోన్నత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, రాజ్యాంగబద్ధులై నడుచుకోవాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## మహనీయుల త్యాగఫలం మన గణతంత్ర దినోత్సవం : టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ ముల్ల రజాక్

**ఉదయం న్యూస్ రుద్ర వరం**



రుద్రవరం (చిలకలూరు) : మండల పరిధిలోని చిలకలూరు గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో 77వ రిపబ్లిక్ డే వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన జరిగిన రిపబ్లిక్ డే వేడుకలకు నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముల్లా రజాక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా మువ్వన్నెల మూడు రంగుల జెండాను ముల్ల రజాక్ ఆవిష్కరించారు.అనంతరం పలు క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ముళ్ళ రజాక్ చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేసే స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముళ్ల రజాక్ మాట్లాడుతూ మహనీయుల త్యాగఫలమే నేటి రిపబ్లిక్ డే దినోత్సవం అని ఆనాటి త్యాగధనుల కృషి శ్రమ పట్టుదల జాతి ఐక్యత దేశభక్తి ఫలితమే నేటి రాజ్యాంగం అమలవుతున్నదని అన్నారు. నేటి తెలుగుదేశం పార్టీ పాలనలో ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ గారి సారథ్యంలో కుల మత వర్గాలకు అతీతంగా రాజ్యాంగ ఫలాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు టిడిపి నేతలు ఈడిగా రాముడు సి రామ్ గోపాల్ ముళ్ళ అన్వర్ సిరివెళ్ల హుస్సేన్ భాష, ముళ్ళ ఇమామ్ హుస్సేన్ జమాల్ బాషా ఇతర నాయకులు ప్రముఖులు పాల్గొన్నారు.

## జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే.ప్రభుత్వ లక్ష్యం ఆదర్శ సురభి వనపర్తి జిల్లా కలెక్టర్

**ఉదయం న్యూస్ వనపర్తి .**



కాకుండా అందించి వారి ఆకాంక్షలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి( నేడే సోమవారం) 77వగణతంత్ర దినోత్సవ వేడుకల్లో వివరించారు...

భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు బాధ్యతలను ప్రతి ఒక్కరు గౌరవించి దేశఅభివృద్ధిలో భాగస్వాములు కావాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ స్థానిక పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల కు ఆయన ముఖ్య అతిధిగా హాజరు. అనంతరం పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు సాధించిన ప్రగతి పై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రసంగిస్తూ తెలంగాణ బిడ్డలను మహాలక్ష్మి లను చెయ్యాలనే ఉద్దేశంతో చేపట్టిన కార్యక్రమం మహాలక్ష్మి పథకం. ద్వారా రాష్ట్రంలో ఏ ప్రాంతానికి ఆర్టీసీపల్లె వెలుగు ఎక్స్ ప్రెస్ బస్సులలో మహిళలు. ట్రాన్స్ జెండర్ లకు9 డిసెంబర్ 2023 నుండి ఏదైనా ప్రభుత్వం గుర్తింపు కార్డుచూపి ఉచిత ప్రయాణం చేసే వీలు కల్పించడం జరిగిందని అన్నారు..

## బాలల హక్కులను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషించిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్.రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



బాలల హక్కులను పూర్తిస్థాయిలో వారికి అందించడంలో మరియు బాల్య వివాహాలను నిర్మూలించడంలో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సంస్థ యానివర్సరీ డే 25వ్ర జనవరి . జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ నెట్వర్క్ లో భాగస్వామి అయినందుకు గర్వపడుతున్నామని ఈ సందర్భంగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్ హర్ష భాగం వ్యక్తం చేశారు.

రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించింది. విద్యార్థులతో క్యాండిల్ ర్యాలీ మరియు బాల్య వివాహాన్ని నిషేధ చట్టం 2006 గురించి వివరించి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

ఈ సందర్భంగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్ మాట్లాడుతూ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ నెట్వర్క్ లో భాగస్వామినై బాలల హక్కులను పరిరక్షించడంలో ముందడుగు వేస్తున్నామని ప్రభుత్వ యంత్రాంగం కూడా చాలా చురుకుగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఇదేవిధంగా జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ నెట్వర్క్ తో మరియు ప్రభుత్వంతో కలిసి క్రియాశీలకంగా పనిచేస్తూ 2030 నాటికి బాల్య వివాహాలను నిర్మూలించి బాల్య వివాహ రహిత భారత్ నిర్మాణానికి పునాదులు వేస్తామని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ , జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ కోఆర్డినేటర్స్ అడ్విన్ థామస్, చంద్రశేఖర్, శ్రీలక్ష్మి, అరుణ, కన్నన్ కుమార్, రాజశేఖర్, దివ్యభారతి, ముబిన్, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

# 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

**జాతీయ జెండా ఎగురవేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



దేశమంతా మువ్వన్నెల జెండా ఎగురవేస్తూ రిపబ్లిక్ డే వేడుకలు జరుపుకుంటున్నాంరాజ్యాంగాన్ని అమలు చేసుకొని ముందుకు పోతున్నాం.అనాడు స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం సాధించుకున్నాం.ఈనాడు రాజ్యాంగాన్ని రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి, ప్రజాస్వామ్యాన్ని కోడుకోవడానికి, మానవ హక్కులను కాపాడుకోవడానికి అందరు ఈదేశ సమగ్రతకు పునరంకితం కావాలిఅనేక అంశాల మీద దేశంలో అలజడి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు.

కులం, మతం అంశాల్లో విద్వేషాలు రగిల్చే ప్రయత్నం చేస్తున్నారు రాజ్యాంగానికి ప్రమాదం కలుగుతున్న సందర్భంలో ప్రతి పౌరుడు ఆనాడు పెద్దలు స్వాతంత్ర్య సాధన కోసం ఎలా పోరాడారో ఈనాడు రాజ్యాంగ రక్షణకు కృషి చేయాలి.

తొలి భారత ప్రధాని పంచవర్ష ప్రణాళికలు, వ్యవసాయక, పారిశ్రామిక విప్లవం, విద్యకు సంబంధించిన ఐఐటీ ఐఐఎం లాంటి విద్యా సంస్థలు స్థాపించడం, బహుళార్థక సాధక ప్రాజెక్టులు నిర్మించడం, పరిశ్రమలు ఏర్పాటు చేయడం లాంటివి నెహ్రూ, గరిభి హటావో ఇందిరా గాంధీ సాంకేతిక విప్లవాన్ని తెచ్చింది రాజీవ్ గాంధీ,మన్మోహన్ సింగ్ అనేక ఆర్థిక సంస్కరణలు చేశారు. వీరందరి మార్గదర్శకత్వంలో కాంగ్రెస్ పార్టీ దేశ ఐక్యత కోసం రాజ్యాంగ రక్షణ కోసం పునరంకితం కృషి చేస్తుందిఅందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.

# ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఒక వజ్రాయుధం:- తహసిల్దార్ జి.సుభద్రమ్మ, డిటి-పఠాన్ బాబు

**ఆత్మకూరు ఉదయం న్యూస్**



పాములపాడు:- పాములపాడు మండలంలోని, అన్ని అన్ని పోలింగ్ కేంద్రాలలో తహసిల్దార్- జి.సుభద్రమ్మ, డిటి-పఠాన్ బాబు ల ఆధ్వర్యంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బూత్ స్థాయి అధికారులతో కలిసి ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ జి.సుభద్రమ్మ, డిటి- పఠాన్ బాబు లు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు మరియు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, రాజ్యాంగ విలువల పరిరక్షణకు ఓటు ఎంతో అమూల్యమైనదని అన్నారు. అర్హత కలిగిన యువతీ యువకులందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు వేయడం కేవలం ఒక హక్కు మాత్రమే కాకుండా, గణతంత్రాన్ని బలోపేతం చేసే ఒక పవిత్రమైన పౌర బాధ్యత అని ఆయన గుర్తుచేశారు. ప్రజలందరికీ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ డి.ఖాజాబీ, విఆర్వోలు శివన్న, మహబూబ్ సాహెబ్, కలిముల్లా, రాముడు, మక్బూల్ భాష, తదితర విఆర్వోలు, వీఆర్ఏలు, ఆయా గ్రామాల ఓటరు మహాశయులు పాల్గొనడం జరిగింది.

# నాగులకుంట పునర్జీవ పనులకు శంకుస్థాపన చేసిన మీూా మేఘారెడ్డి

**ఉదయం న్యూస్ వనపర్తి**

ఎబ్బేరు మున్సిపాలిటీ 11 వ వార్డు లో గల నాగులకుంటలో అమృత్ స్కీం 2.0 ద్వారా రూ. 3 కోట్ల 14 లక్షల 60 వేల రూపాయలతో చేపట్టిన పునర్జీవ పనులకు సోమవారం వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి శంకుస్థాపన చేశారుదినదిన అభివృద్ధి చెందుతున్న పెబ్బేరు పట్టణంలోని మురికి ఈ కుంటలోకి చేరి గుంట పూర్తిగా కనిష్టమైపోయిందిఈ క్రమంలో గుంట నీటిని శుద్ధి చేసి గుంటకు పునర్జీవనం ఇవ్వడానికి అమృత్ స్కీం 2.0 ద్వారా పనులు చేపట్టిన ఎమ్మెల్యే తెలిపారుదీంతో కుంట పూర్తిగా స్వచ్ఛమైన నీటితో నిండటమే కాకుండా కొట్టడానికి శోభయామనంగా మారనిందని మినీ ట్యాంక్ బండ్ లాగా కారు ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారువీలైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని నాణ్యవంతంగా చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారుకార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదుని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నాయకులు రంజిత్, దయాకర్ రెడ్డి, యుగేందర్ రెడ్డి. సురేందర్ గౌడ్ పట్టణ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడల రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**ప్రభుత్వ కార్యాలయాల యందు, పాఠశాలల యందు ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు. పోరాటయోధుల వేషాధారణలో అలరించిన చిన్నారులు.**

**పత్తికొండ/తుగ్గలి:ఉదయం న్యూస్:**



తదుగ్గలి మండల పరిధిలోని గల అన్ని ప్రభుత్వ కార్యాలయాల యందు, ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల యందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు.సోమవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి లో గల తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ రవి,వీఆర్వో లు మరియు రెవెన్యూ సిబ్బంది సమక్షంలో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పించి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో విశ్వమోహన్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి లు కార్యాలయం నందు జెండాను ఆవిష్కరించి 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా తుగ్గలి పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ నరేష్,జొన్నగిరి పోలీస్ స్టేషన్ నందు ఎస్సై మల్లికార్జున తమ పోలీస్ సిబ్బందితో కలసి చిన్నారుల సమక్షంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా తుగ్గలి లో గల నోవి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ప్రధానోపాధ్యాయులు తిప్పయ్య తోటి ఉపాధ్యాయులతో,చిన్నారుల సమక్షంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా సాధన విద్యానికేతన్ నందు కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్ తోటి ఉపాధ్యాయులతో కలసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.వివిధ పోరాటయోధుల వేషధారణతో చిన్నారులు అలరించారు. నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలోని మార్కెట్ యార్డ్ నందు మార్కెట్ యార్డ్ చైర్మన్ అల్లంకొండ నబి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు తుగ్గలి రంగా,అమీనాబాద్ వెంకటేష్,మార్కెట్ యార్డ్ సెక్రెటరీ కార్నర్లీస్ తదితరులు పోరాట యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించి,త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.అదేవిధంగా ఉప్పర్లపల్లె సహకార సంఘం నందు సొసైటీ అధ్యక్షులు అప్పా వేణుగోపాల్,మారెళ్ళ సొసైటీ నందు సొసైటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డిలు సొసైటీ డైరెక్టర్ల,సొసైటీ సిబ్బంది ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.తుగ్గలి మండలం వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల యందు 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# అన్నమయ్య జిల్లాలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**రాయచోటి, జనవరి 26: (ఉదయం ప్రతినిధి)**



అన్నమయ్య జిల్లాలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని మదనపల్లి, రాయచోటి, పీలేరు, పుంగనూరు, తంబళ్లపల్లెనియోజకవర్గాలలో పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, రాజకీయ పార్టీల కార్యాలయాల్లోనూ గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మదనపల్లి బెంగళూరు రోడ్డు లోని బీటీ కళాశాల మైదానంలో అత్యంత వేడుకగా కన్నుల పండుగగా జరిగిన 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు.ఈ వేడుకలలో కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ నిశాంత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్ల కళ్యాణి, డిఆర్ఓ మధుసూదనరావు, రాయచోటి మరియు పీలేరు ఆర్డీవో శ్రీనివాస్ వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, పోలీసులు, వివిధ పాఠశాలలు కళాశాలల విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు తదితరులు వేడుకలలో పాల్గొన్నారు.ఉదయం 9.00గం.లకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జాతీయ జెండా పతాకావిష్కరణ గావించి రాష్ట్రీయ సెల్యూట్ చేశారు.అనంతరం జిల్లా ఎస్పీ ఎస్పీ జిల్లా ఎస్పీ ధీరజ్ తో కలిసి మైదానంలో పెరేడ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా పెరేడ్ మైదానంలో వివిధ ప్లాటూన్లు మార్చ్ ఫాస్ట్ నిర్వహించాయి.ఈ సందర్భంగా జిల్లాలో చేపట్టి అమలు చేస్తున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ నిశాంత్ కుమార్ గారు ప్రజలకు సందేశమిచ్చారు.77వ భారత గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సోమవారం ఉదయం అన్నమయ్య జిల్లా మదనపల్లి కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, పతాకావిష్కరణ చేసి, జాతీయ జెండాకు వందనం గావించిన తదనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అంతకుముందుగా కలెక్టరేట్ ప్రవేశ ద్వారం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు ఎనలేని త్యాగాలు చేశారు. వారందరి ఆశయాలను, ఆదర్శాలను స్ఫూర్తిగా

తీసుకొని క్రమశిక్షణతో దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమమైన మన రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరు నిబద్ధత ఉండాలని ఈ సందర్భంగా జెసి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, డిఆర్ఓ మధుసూదన్ రావు, కలెక్టరేట్ ఏవో నాగభూషణం, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలక్టరేట్ సూపరింటెండెంట్లు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు.

# 10 కుటుంబాలు టిడిపిలో చేరిక

**తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ [illegible] ఆకర్షితులైతున్నటువంటి ఈ నేపథ్యంలో ఆదివారం బద్వేల్ నియోజకవర్గం అట్లూరు మండలం మాడ పూర్ గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి పార్టీ నుండి 10 కుటుంబాలు అట్లూరు మండలం టిడిపి అధ్యక్షులు పాపదిపు మల్లికార్జున్ రెడ్డి, టిడిపి స్టేట్ ఉపాధ్యక్షులు కొత్తపు ముని రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పలువురికి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, మాడపూర్ కు చెందిన కుప్పం పెద్ద సుబ్బారెడ్డి రమణారెడ్డి శేఖర్ రెడ్డి వెంకటసుబ్బారెడ్డి రమణారెడ్డి తోపాటు మరో కొందరు టిడిపి పార్టీలో చేరారు, ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు మద్దిక పుల్లారెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, రెడ్డి చర్ల గంగాగిరి రాజు, స్టేట్ ఆర్యవైశ్య కార్పొరేషన్ అండ్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య, సింగం పల్లె శివయ్య స్వామి తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# 'ఒక తరం "ఒక జీవన పాఠం:

**తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



చేతిలో ఫోన్ లేదు జేబులో డబ్బు మోతాదు కాదుఇంట్లో ఏసీలు, కూలర్లు లేవు.అయినా సరేఆతరం ముఖాల్లో ఒక ప్రశాంతత ఉండేది.

మనకంటే వందేళ్లు ఎక్కువ ఆనందంగా,వందేళ్లు ఎక్కువ ఆరోగ్యంగావాళ్లు జీవించారు.ఇది కేవలం జ్ఞాపకాల దాగిన నాస్టాల్జియా కాదు.ఇది మనం ఒప్పుకోవాల్సిన ఒక నిజం. ప్రశ్న ఒక్కటే:

అసలు వాళ్ల జీవితాన్ని అంత బలంగా నిలబెట్టిన రహస్యం ఏమిటి?

ఈ తరం వెళ్లిపోతేమనకు ప్రేమను పంచే చేతులు ఉండవు.

మన మాటలను మధ్యలో ఆపకుండా వినే చెవులు ఉండవు.

మన చిన్న విజయాలను చూసి కన్నీరు పెట్టే కళ్ళు ఉండవు.

మన కళ్ల ముందే ఒక శకం నిశ్శబ్దంగా ముగిసిపోతోంది.

మనకు జన్మనిచ్చిన,జీవితం ఎలా జీవించాలో నేర్పిన ఒక గొప్ప తరం నెమ్మదిగా శాశ్వత వీడ్కోలు చెబుతోంది.వాళ్లతో పాటు వాళ్ల విలువలు, వాళ్ల ఆప్యాయతలు,వాళ్ల జీవనశైలి కూడామసకబారిపోతోంది. మనము నిజంగా ఏం కోల్పోతున్నామోమనకు పూర్తిగా అర్థమవుతోందా?ఒక్కసారి వెనక్కి తిరిగి చూద్దాం.ఆ తరం గొప్పతనం ఏమిటి?అది అన్నం తినే ముందుపక్క వారి ఆకలిని గుర్తించిన తరం.ఇళ్లు చిన్నవే. కానీమనుషుల మధ్య ప్రేమ విశాలమైనది.వాళ్లు ఎప్పుడూ"నేను" అనలేదు."మనము" అని జీవించారు.ఉమ్మడి కుటుంబాల్లో కష్టాలు పంచుకున్నారు.సుఖాలు పంచుకున్నారు.కన్నీళ్లను దాచుకోలేదు.ఆనందాన్ని దాచుకోలేదు.ఆస్తుల కంటేఆప్యాయతలకు విలువ ఇచ్చిన తరం అది. డబ్బు కన్నాబంధాలే జీవితమని నమ్మిన తరం.సమయాన్ని గౌరవించిన జీవితం. ఆ తరంసమయాన్ని జయించలేదు,సమయంతో కలిసి నడిచింది.పని సమయానికి పని.మనుషుల సమయానికి మనుషులు.ఎవరికి ఎంత సమయం ఇవ్వాలోవాళ్లకు సహజంగానే తెలుసు. ఇప్పుడు మన దగ్గర టైమ్ మేనేజ్?మెంట్ యాప్స్ ఉన్నాయి. కానీ సమయానికి మనిషిగా ఉండే గుణంనెమ్మదిగా మాయమవుతోంది.విద్య, జ్ఞానం, జీవన బుద్ధి వాళ్లకు పెద్ద పెద్ద డిగ్రీలు ఉండకపోవచ్చు. కానీజీవితం అనే పుస్తకాన్ని పూర్తిగా చదివిన తరం వాళ్లు.

గడియారం లేకున్నాసూర్యుణ్ని చూసి సమయం చెప్పగలిగారు.క్యాలిక్యులేటర్ లేకున్నానోటి లెక్కలతో జీవితం నడిపారు.ఇంటర్నెట్ లేకున్నాఅపారమైన జ్ఞానాన్ని మనసులో భద్రపరచుకున్నారు.జీపీఎస్ లేకున్నాగమ్యాన్ని తప్పకుండా చేరగలిగారు.తెలివి అంటే మార్కులు కాదని వాళ్లు మనకు నేర్పారు.జ్ఞానం అంటే సమాచారం కాదు,అనుభవం అని చూపించారు.ప్రకృతితో ఉన్న బంధంవాళ్లు ప్రకృతిని వాడుకోలేదు,దోపిడీ చేయలేదు గౌరవించారు. చెట్టు అంటే నీడ.నది అంటే తల్లి.మట్టి అంటే దేవుడు.ఇప్పుడుప్రకృతిని ఫోటోల్లో చూస్తున్నాం.అప్పుడు వాళ్లు ప్రకృతిలోనే జీవించారు.అందుకే వాళ్ల జీవితంసహజంగా ఉండేదిఆరోగ్యంగా ఉండేది.సంబంధాలు, సంభాషణలుచేతిలో మొబైల్ ఫోన్ లేదు.కానీమనసు విప్పి మాట్లాడుకునే మనుషులు ఉన్నారు.పోస్ట్ కార్డు మీద రాసిన నాలుగు వాక్యాలు ఈరోజు గంటల కొద్దీ మాట్లాడే ఫోన్లకంటేఎక్కువ ప్రేమను పంచేవి.

ఎదురుగా కూర్చుని మాట్లాడేవారు.కళ్ళల్లోకి చూసి నవ్వేవారు.

బాధను దాచుకోకుండా చెప్పేవారు. ఇప్పుడుమన దగ్గర ఫోన్లు ఉన్నాయి.

మనుషుల మధ్య దూరం కానీ పెరిగింది.అదే వాళ్లకు మనం ఇవ్వగలిగిన అతిపెద్ద గౌరవం..తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

# చిత్రేనిపల్లె గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



రుద్రవరం: రుద్రవరం మండలం, చిత్రేనిల్లె గ్రామ సచివాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మైలేరి సురేఖ, ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య, తెలుగుదేశం పార్టీ తాలూకా సీనియర్ నాయకులు కోరే సంజీవరాయుడు, సచివాలయం సిబ్బంది.మైలేరి మల్లయ్య మాట్లాడుతూ ఎందరో మహనీయులు త్యాగాలతో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అందించిన రాజ్యాంగం వల్ల భారతదేశం సర్వసత్తాక, సార్వభౌమ, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా అవతరించిందని,అటువంటి రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును జాతీయ పండుగ గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా దేశ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోముద్దం నాగప్రసాద్, పగడాల సుబ్బారావు, రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, దొడ్డి నరసయ్య, అంగ రామలింగం, షేక్ రహంతుల్లా, గోపు కిట్టయ్య, స్కూలు ప్రధానోపాధ్యాయులు మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మల్లెం కొండేశరస్వామిని దర్శించుకున్న బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఏ పి ఐ ఐ సి రాష్ట్ర డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




గోపవరం మండలం, బ్రాహ్మణపల్లి పంచాయతీ పరిధిలో వెలసిన శ్రీ మల్లెంకొండ స్వామివారిని ఈరోజు బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ స్టేట్ డైరెక్టర్ వద్దిబోయిన ప్రసాద్ రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ఉత్తమ ఉద్యోగిగా పురస్కారం అందుకొన్న పక్కిరప్ప

**ఆత్మకూరు ఉదయం న్యూస్**




సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలంలో ఆర్ డబ్ల్యు ఎస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న పక్కిరయ్య సార్ గారికి ఉత్తమ ఉద్యోగిగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ జిల్లా ఎస్పీ సునీల్ శరన్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా పురస్కారం అందుకున్నారు ప్రజలకు
ఆర్ డబ్ల్యూఎస్ శాఖలో గ్రామీణ ప్రాంత ప్రజలకు త్రాగునీరు మంచినీటి కుళాయిలు ఏర్పాటుచేసి ప్రజాభివృద్ధి కోసం విధి నిర్వహణలో సేవలందించిన పక్కిరయ్య సార్ గారికి ఉత్తమ పురస్కారం అందుకోవడం పై తోటి ఉద్యోగులు ప్రజలు స్నేహితులు శ్రేయోభిలాషులు పలువురు హర్షం వ్యక్తం చేశారు

# జాతీయ జెండాను ఆవిష్కరించిన: రాష్ట్రపతి ముర్ము

**న్యు ఢిల్లీ, ఉదయం న్యూస్**



గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఢిల్లీలోని కర్తవ్యపథ్?లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కల్నల్ ఫ్రెడ్రిక్? సైమన్? నేతృత్వంలో ఐరోపా సమాఖ్యకు చెందిన నలుగురు ఫ్లాగ్? బేరర్స్?తో వందనం స్వీకరించారు. కెప్టెన్ అహాన్ కుమార్ నేతృత్వంలో 61 కావలరీ వందన సమర్పణ చేశారు.

# దేశ ఐక్యతకు , సమగ్రత కు అందరు పాటుపడాలి - గణతంత్ర దినోత్సవ వేడుకల్లో

**డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



77వ గణతంత్ర వేడుకల్లో డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, పరాయిపాలన నుండి ఎంతో మంది త్యాగధనుల పోరాటం ద్వారా భారతదేశానికి విముక్తి పొంది స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చి, పటిష్టమైన రాజ్యాంగ రూపకల్పన ద్వారా ప్రజలందరికీ స్వేచ్ఛా సమానత్వాన్ని అందించిన రోజు 26 జనవరి 1950 తేదీని గణతంత్ర దినోత్సవంగా జరుపుకోవడం సంతోషమని, ప్రతి పౌరుడు నా దేశం నా బాధ్యత అనే విధంగా దేశాన్ని రక్షించుకోవడం, దేశం పట్ల గౌరవాన్ని పెంపొందించుకోవడం ద్వారా సమానత్వాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు ఆయన జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.


# దేశ ఐక్యతకు , సమగ్రత కు అందరు పాటుపడాలి - గణతంత్ర దినోత్సవ వేడుకల్లో

**డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




77వ గణతంత్ర వేడుకల్లో డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, పరాయిపాలన నుండి ఎంతో మంది త్యాగధనుల పోరాటం ద్వారా భారతదేశానికి విముక్తి పొంది స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చి, పటిష్టమైన రాజ్యాంగ రూపకల్పన ద్వారా ప్రజలందరికీ స్వేచ్ఛా సమానత్వాన్ని అందించిన రోజు 26 జనవరి 1950 తేదీని గణతంత్ర దినోత్సవంగా జరుపుకోవడం సంతోషమని, ప్రతి పౌరుడు నా దేశం నా బాధ్యత అనే విధంగా దేశాన్ని రక్షించుకోవడం, దేశం పట్ల గౌరవాన్ని పెంపొందించుకోవడం ద్వారా సమానత్వాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు ఆయన జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ముక్కంటి సేవలో సినీ నటి ప్రవీణ

**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి జనవరి 26**



శ్రీకాళహస్తీశ్వరాలయం కు సోమవారం తెలుగు చలన చిత్ర నటి ప్రవీణ కడియాల ఈ టీవీ డైరెక్టర్ అనిల్ కడియాల, బుక్క నవీన్ కుమార్ ఆలయం కు విచ్చేశారు.ముందుగా వీరికి దక్షిణ గోపురం వద్ద ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవారి ని దర్శించుకుని గురు దక్షిణామూర్తి వద్ద వేద పండితులచే ప్రత్యేక ఆశీర్వచనం స్వామి అమ్మవార్ల చిత్రపటం తీర్థ ప్రసాదాలు ఆలయ అధికారులు అందజేశారు.

# భరతమాత...ముద్దు బిడ్డలు

**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి జనవరి 26**



శ్రీకాళహస్తిలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో చిన్నారులు భరతమాత, జాతీయ నాయకుల వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాలలో యూకేజీ చదువుతున్న శిరీష, సోహన్ ల కుమార్తె చిన్నారి సూఫియా భరతమాత వేషధారణతో గణతంత్ర వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలువగా మరికొందరు చిన్నారులు భరతమాత ముద్దుబిడ్డలైన గాంధీజీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ తదితరుల వేషధారణలో ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, పలువురు తల్లిదండ్రులు చిన్నారులను అభినందించారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ గారి నుండి ప్రశంసా పత్రాలు అందుకుంటున్న జిల్లా అధికారులు






















# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆర్టీసీ బస్సును నడిపిన మహిళ

**ఎస్సీ కార్పొరేషన్ ద్వారా బస్ డ్రైవింగ్ లో శిక్షణ పొందిన తొలి ఎస్సీ మహిళ**

**కర్నూలు, జనవరి 26:-**

ప్రధాన మంత్రి అనుసూచిత జాతి అభ్యుదయ్ యోజన (గ్రావీ-ాజీూ) పథకం కింద ఎస్సీ యువతకు అందిస్తున్న మోటార్ డ్రైవింగ్ శిక్షణలో భాగంగా, రాష్టం లోనే హెవీ వెహికల్ డ్రైవింగ్?లో మొట్టమొదటిగా శిక్షణ పొందిన ఎస్సీ మహిళ కర్నూలు నగరానికి చెందిన విశ్వ వాణి. ఈ శిక్షణ లో 20 మంది పాల్గొనగా విశ్వ వాణి ఒక్కటే మహిళ.సోమవారం 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ పెరేడ్ మైదానంలో ప్రదర్శించిన శకటాల్లో బస్ డ్రైవింగ్?లో శిక్షణ పొందిన ఎస్సీ మహిళ స్వయంగా బస్సును నడుపుకుంటూ రావడం ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి విశ్వవాణిని అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందచేశారు.


# గూడు లేని బాబా సాహెబ్ అంబేద్కర్....

**రేణిగుంట: జనవరి 26**



గణతంత్ర దినోత్సవం సందర్భంగా జీపాల్యం పంచాయతీ పరిధిలోని కుర్ర కాలువ దళితవాడ సమీపంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి కుర్ర కాలువ సుబ్రహ్మణ్యం మరియు నాగరాజు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత ఆశయాలను గౌరవించడంలో నేటి పాలకులు విఫలమవుతున్నారని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.
దళితవాడలోని అంబేద్కర్ భవనాన్ని మరియు దళితుల ఇళ్లను కూల్చివేసి దాదాపు 20 నెలలు కావస్తున్నా ఇప్పటివరకు దాని పునర్ నిర్మాణం చేపట్టకపోవడం రాజకీయ నాయకుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని విమర్శించారు. తక్షణమే స్పందించి ప్రభుత్వం నూతన భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఇళ్లను కూల్చడంలో ముందున్న రెవిన్యూ శాఖ అధికారులు గణతంత్ర దినోత్సవం సందర్భంగా కార్యాలయం ఎదుట జండా వందనం చేస్తున్నప్పుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టకపోవడం, ఆయనని స్మరించకపోవడం అధికారుల నిర్లక్ష్య వైఖరికి తార్కానమని అంబేద్కర్ నాగరాజు తన ఆవేదనను వ్యక్తం చేశారు

# చలికాలంలో వర్కౌట్





చలికాలంలో వర్కౌట్ చేయడానికి అస్సలు వీలు కాదు. ముసుగు తన్ని పడుకోవాలనిపిస్తోంది. అలాంటప్పుడు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకోండి. చలిలో ఈ ఎక్సర్‌సైజెస్ చేస్తే చాలా మంచిదట.. వర్కౌట్ చేయడం చాలా ముఖ్యం. ఏ కాలమైనా సరే కొంత వర్కౌట్ చేస్తే బాడీ యాక్టివ్‌గా ఉంటుంది. ముఖ్యంగా చలికాలంలో వర్కౌట్ గురించి ఎక్కువగా ఆలోచించరు. కానీ, ఈ టైమ్‌లో కూడా ఎక్సర్‌సైజ్ చేయాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

చిన్నారులలో ఉండే భయాలు, ఫోబియాలను పోగొట్టడం ఎలా?

నడక, పరుగు.. రన్నింగ్, వాకింగ్ అనేది ఆరోగ్యానికి హెల్ప్ చేసే వర్కౌట్స్, ఇవి గుండె ఆరోగ్యానికి చాలా మంచివి. చల్లని వాతావరణంలో నడవడం, పరుగెత్తడం వల్ల ఎక్కువ కేలరీలు ఖర్చవుతాయి. ఎందుకంటే, చల్లని గాలి మీ ఏకాగ్రత, ఒత్తిడిని తగ్గిస్తాయి. ఇవి రెండు బరువు తగ్గేందుకు హెల్ప్ చేస్తాయి.

పుష్కలంగా నీరు.. ఈ టైమ్‌లో చాలా మంది నీరు తాగరు. కానీ, ఏ టైమ్‌లో అయినా నీరు తాగాలి. దీంతో డీ హైడ్రేట్ అవ్వరు. హైడ్రేషన్ స్థాయిలను అదుపులో ఉంచుకోవాలి. లేకపోతే బాడీలో రక్త ప్రసరణ తగ్గి వేడి తగ్గుతుంది. మీరు డీహైడ్రేట్ అయినప్పుడు చర్మం పొడిగా మారడం, అలసట, తలనొప్పిగా ఉంటుంది.

సరైన బట్టలు.. ఈ టైమ్‌లో బాడీలో రక్త ప్రసరణ తగ్గి శరీరం బిగుసుకుపోతుంది. దీంతో వర్కౌట్ చేయడం కష్టమవుతోంది. అలా కాకుండా ఉండాలంటే బాడీని వెచ్చగా ఉండే బట్టలు వేసుకోండి. దీని వల్ల శరీరం చల్లబడదు. అలా అని ఎక్కువ బట్టలు వేసుకోకూడదు.

లంచ్ టైమ్‌లో.. సాధారణంగా మార్నింగ్ వర్కౌట్ చేస్తాం. కానీ, చలికాలంలో చేయలేం. అలాంటప్పుడు లంచ్ బ్రేక్‌లో చేయండి. దీని వల్ల శక్తితో తిరిగి పని చేయడానికి హెల్ప్ చేస్తుంది. దీనికోసం వాకింగ్, స్ట్రెచింగ్ వర్కౌట్స్ చేయొచ్చు. దీని వల్ల మానసిక సమస్యల, శారీరక బలం, ఫ్లెక్సిబిలిటీ పెరుగుతుంది. ప్రతిరోజూ వర్కౌట్ చేయడానికి కొన్ని యోగాసనాలు, ధ్యానం చేయొచ్చు.

స్ట్రెచెస్.. కచ్చితంగా స్ట్రెచెస్ చేయాలి. దీని వల్ల శరీరం వేడిగా మారి రక్త ప్రసరణ మెరుగ్గా మారుతుంది. కండరాలని సులువు చేసి పనితీరు మెరుగ్గా చేస్తుంది. దీని వల్ల కండరాల ఒత్తిడి, నొప్పి తగ్గి ఎలాంటి సమస్యలు లేకుండా అవుతాయి.

# రోజూ 7 గంటల కంటే తక్కువ సమయం నిద్రపోతే..

మనం ఆరోగ్యంగా ఉండటానికి.. ప్రశాంతమైన నిద్ర చాలా అవసరం. అందుకే.. ప్రతిరోజూ కనీసం 7 నుంచి 9 గంటలు నిద్రపోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అయితే.. ఫోన్‌ల వాడకం ఎక్కువవ్వడం, అయితే తీరిక లేని పనులు, నైట్ షిఫ్టులు, లైఫ్‌స్టైల్ మార్పులు కారణంగా చాలామంది నిద్రను నిర్లక్ష్యం చేస్తున్నారు. దీని ప్రభావం మన రోజువారీ పనులు, ఆరోగ్యంపై తీవ్రంగా ఉంటోందని నిపుణులు చెబుతున్నారు. రోజుకు 7 గంటలు కూడా ప్రశాంతంగా నిద్రపోకపోతే.. ఎలాంటి దుష్ప్రభావాలు ఎదురవుతాయో ఈ స్టోరీలో చూద్దాం.

7 గంటల నిద్ర ఎందుకు అవసరం.. రాత్రి పూట నిద్రపోతున్నప్పుడు.. మన శరీరం రిపేర్ మోడ్‌లోకి వెళ్తుంది. కణాలు రిపేర్ అవుతాయి, కండరాలు పునర్నిర్మించబడతాయి, మీరు రిఫ్రెష్ అవుతారు, రియాక్టివేట్ అవుతారు. అభిజ్ఞా పనితీరు మెరుగుపడటానికి, జ్ఞాపకశక్తి పెరగడానికి, ఆలోచనా శక్తి పెరగడానికి.. 7 నిద్ర కీలకం. 7 గంటల నిద్ర మెదడుకు పవర్ బూస్ట్ లాంటిది, మీరు అప్రమత్తంగా, ఏకాగ్రతతో ఉండేలా చూస్తుంది.





అలసట, ఉత్పాదక తగ్గుతుంది.. ఏడు గంటల కంటే తక్కువ నిద్రపోతే.. డీప్ స్లీప్, వివిధ స్లీప్ సైకిల్స్ గుండా వెళ్లడానికి తగినంత సమయం ఉండదు. ఫలితంగా, మీరు అలసటగా, గజిబిజిగా మేల్కొంటారు. దీంతో మీరు రోజంతా అలసటగా ఉంటారు. మీ రోజువారీ పనులలో ఏకాగ్రత, అప్రమత్త తగ్గుతుంది. మీ పనిలో ఉత్పాదకత తగ్గుతుంది. మీకు సరైన విశ్రాంతి లేకపోతే.. ఆలోచించడంలో స్పష్టత ఉండదు, సమస్యలను పరిష్కరించడం, సమర్థవంతంగా నిర్ణయాలు తీసుకునే మీ సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది.

బరువు పెరుగుతారు.. రాత్రిపూట 7 కంటే తక్కువ నిద్రపోతే.. బరువు పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే పడుకోకుండా ఉన్నప్పుడు శరీరం ఎక్కువ కేలరీలను వినియోగించుకుంటుంది. ఫలితంగా మనకు తెలియకుండా ఎక్కువ ఆహారం తీసుకుంటాం. ఇది అధిక బరువుకు దారి తీస్తుంది. నాలుగు గంటల కంటే తక్కువగా పడుకున్న వారిలో దాదాపు 10శాతం అనవసరపు కొవ్వులు పెరిగినట్లు ఓ అధ్యయనంలో తేలింది. కనీసం 7 నుంచి 9 గంటలపాటు నిద్రపోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇమ్యూనిటీ బలహీనపడుతుంది.. మీ రోగనిరోధక వ్యవస్థ ఉత్తమంగా పనిచేయడానికి ప్రశాంతమైన నిద్రపై ఆధారపడుతుంది. గాఢమైన నిద్రలో, మీ శరీరం సైటోకిన్‌లను ఉత్పత్తి చేస్తుంది, విడుదల చేస్తుంది. ఇవి ఇన్‌ఫెక్షన్లు, వాపులతో పోరాడటానికి తోడ్పడతాయి. మీరు 7 గంటల కంటే తక్కువ నిద్రపోతే.. రోగనిరోధక శక్తిని పెంచే ఈ సైటోకిన్‌లను ఉత్పత్తి చేసే సామర్థ్యం తగ్గుతుంది. ఇది మీ రోగనిరోధక రక్షణను బలహీనపరుస్తుంది. జలుబు, ఫ్లూ, ఇతర ఇన్ఫెక్షన్‌ల వంటి అనారోగ్యాలకు ముప్పు పెరుగుతుంది. హార్మోన్ల అసమతుల్యత... శరీరానికి తగినంత విశ్రాంతి లభించకపోతే ఆ ప్రభావం హార్మోన్లపై పడుతుంది. మనం నిద్రపోతున్నప్పుడు కూడా శరీరంలోని అవయవాలన్నీ యాక్టివ్‌గా పనిచేస్తుంటాయి. ఆ సమయంలో శరీరంలోని అంతఃస్రావక వ్యవస్థ హార్మోన్లను నియంత్రిస్తుంటుంది. ఇందులో సంతానోత్పత్తికి కారణమయ్యే కీలకమైన ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్, హార్మోన్లు కూడా ఉంటాయి. నిద్రలేమి వల్ల ఈ హార్మోన్ల స్థాయుల్లో హెచ్చుతగ్గులు వస్తుంటాయి. ఫలితంగా సంతానలేమికి కారణమయ్యే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. వీటికి తోడు లైంగికాసక్తి తగ్గడం, మూడ్ స్వింగ్స్ వంటి సమస్యలు కూడా వస్తాయంటున్నారు.

# రక్తం తక్కువగా ఉందా..?




హిమోగ్లోబిన్ అనేది ఎర్ర రక్త కణాలలో ఉండే ప్రోటీన్, ఇది శరీరమంతా ఆక్సిజన్‌ను తీసుకువెళ్లడానికి కీలకపాత్ర పోషిస్తుంది. హిమోగ్లోబిన్‌ను తయారు చేయడానికి, కణాలకు హీమ్ అనే భాగాన్ని నిర్మించడానికి ఇనుము అవసరం. మీ డైట్‌లో సరిపడా ఐరన్ తీసుకోకపోతే.. శరీరం తగినంత ఎర్ర రక్త కణాలను ఉత్పత్తి చేయలేదు లేదా కణాలకు హిమోగ్లోబిన్ లోపిస్తుంది.





తక్కువ హిమోగ్లోబిన్ స్థాయిలు రక్తహీనతకు దారితీయవచ్చు, ఇది అలసట, బలహీనత, తల తిరిగినట్టు అనిపించటం, చర్మం పాలిపోవటం ఇతర ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది. ఐరన్ లోపాన్ని దూరం చేయాడానికి, హిమోగ్లోబిన్ లెవల్స్ పెంచడానికి.. ఐరన్ రిచ్ ఫుడ్స్ మీ డైట్‌లో చేర్చుకోండి




అలివ్ సీడ్స్.. వీడిని గార్డెన్ క్రెస్ సీడ్స్, హలీమ్ సీడ్స్ అని కూడా పిలుస్తుంటారు. ఐరన్ పవర్‌హౌస్ అని చెప్పొచ్చు. ఈ చిన్న విత్తనాల్లో.. నాన్ హీమ్ ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. వంద గ్రాముల అలివ్ సీడ్స్‌లో దాదాపు 11 ఐరన్ ఉంటుంది. అలివ్ విత్తనాల్లో.. ఐరన్‌తో పాటు.. కాల్షియం, ఫోలిక్ యాసిడ్, విటమిన్ సి వంటి పోషకాలూ ఉంటాయి. ఫోలిక్ యాసిడ్ ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి తోడ్పడుతుంది, విటమిన్ సి ఐరన్ శోషణను పెంచుతుంది. మీరు సలాడ్, పెరుగు, స్మూతీస్‌లో అలివ్ సీడ్స్ యాడ్ చేసుకోవచ్చు.

దానిమ్మ.. ఎర్రగా నిగనిగలాడం దానిమ్మలో ఐరన్ కంటెంట్ అధికంగా ఉంటుంది. ఇది రోజూ తీసుకుంటే.. రక్తహీనత దూరం అవుతుంది. దానిమ్మలోని విటమిన్ సి కంటెంట్ ఇనుము శోషణను పెంపొందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. దానిమ్మలో పొటాషియం, క్యాల్షి యం లాంటి ఖనిజాలతోపాటు ఫైబర్ తగినంత మొత్తంలో ఉంటుంది. అలాగే విటమిన్-సి, కె, బి, ఎ పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు మీ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పాలకూర.. పాలకూర.. ఒక క్లాసిక్ ఐరన్ రిచ్ ఫుడ్. పాలకూరలో ఎర్రరక్త కణాల ఉత్పత్తికి కీలక పాత్ర పోషించే.. ఫోలేట్, ఐరన్ శోషణను మెరుగుపరచడానికి సహాయపడే విటమిన్ సి కూడా అధికంగా ఉంటాయి. పాలకూరలో విటమిన్ ఏ, బి, సి, కె, మెగ్నీషియం వంటి పోషకాలూ అధికంగా ఉంటాయి. ఇవి మీ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. పాలక్ పనీర్, పాలక్ కార్న్, పాలక్ చాట్, పాలక్ సూప్, ఆమ్‌లెట్స్ ఇలా రకరకాల వంటకాలు చేసుకుని ఎంజాయ్ చేయండి. గుడ్లు.. గుడ్డు.. సంపూర్ణ ఆహారం. దీనిలో పోషకాలు అధికంగా ఉంటాయి. ఎగ్‌లో హేమ్ ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఒక పెద్ద ఉడికించిన గుడ్డులో దాదాపు 1 ఇనుము ఉంటుంది. ఐరన్ లోపంతో బాధపడేవారు.. రోజూ ఓ గుడ్డు తీసుకుంటే.. ఆరోగ్యానికి మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

కమల.. కమల పండులో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది సిట్రస్ జాతికి చెందిన పండు, దీనిలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఇది మొక్కల ఆధారిత నాన్-హీమ్ ఐరన్ శోషణను పెంచుతుంది. ఐరన్-రిచ్ ఫుడ్స్‌తో కలిపి విటమిన్ సి-రిచ్ ఫుడ్స్ తీసుకుంటే.. శరీరం ఐరన్ సమర్థవంతంగా గ్రహిస్తుంది.




# దోసకాయలు ఇలా తింటే ఈజీగా బరువు తగ్గుతారట..




దోసకాయలు తింటే ఎన్నో లాభాలు ఉన్నాయి. అందులో ముఖ్యంగా బరువు తగ్గడం. దీని గురించి పూర్తి వివరాలు తెలుసుకోండి. బరువు తగ్గడానికి చాలా మంది వర్కౌట్ చేస్తుంటారు. డైట్ కూడా ఫాలో అవుతారు. అయితే, ఈజీగా బరువు తగ్గాలంటే కొన్ని డైట్ టిప్స్ ఫాలో అవ్వొచ్చు. అందులో సద్గురు ఇచ్చే ఓ మంచి టిప్ గురించి తెలుసుకోండి. దీని వల్ల మీరు ఎలాంటి ఇబ్బంది లేకుండా యోగిలా బరువు తగ్గొచ్చు. అందుకోసం ఆయన ఇచ్చే ఆయన ఇచ్చే డైట్ ఏంటో తెలుసుకుందాం.

బ్రేక్‌ఫాస్ట్.. సద్గురు జగ్గీ వాసుదేవ్ తాను కొన్ని రోజులుగా బరువుని మ్యానేజ్ చేసేందుకు ఓ బ్రేక్‌ఫాస్ట్ ఫాలో అవుతున్నారు. దీని వల్ల ఈజీగా బరువు తగ్గుతారని చెబుతున్నారు. ఈ బ్రేక్‌ఫాస్ట్ తింటే బరువు తగ్గడం మాత్రమే కాదు గుండె, ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. అందుకోసం ఏం తినాలంటే..

దోసకాయ.. దోసకాయలో ఎక్కువ నీటి కంటెంట్ ఉంటుంది. దీనిని ఉదయాన్నే తినడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. ఆరోగ్యానికి నీరు చాలా మంచిది. నీరు తాగడం కంటే ఇలా వాటర్ కంటెంట్ ఉన్న ఫుడ్స్ తినడం వల్ల లాభాలు ఉన్నాయి. దీని వల్ల స్థాయి బ్యాలెన్స్ అయి శరీరమంతా హైడ్రేటెడ్‌గా ఉంటుంది.



బరువు తగ్గేందుకు.. దోసకాయలో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియని స్పీడప్ చేస్తుంది. అదే విధంగా కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. ఇది బరువు తగ్గడానికి సాయపడుతుంది. సద్గురు ప్రకారం, దీనిని ఉదయాన్నే తింటే బరువు తగ్గుతారు.



ఎముకలు, గుండె ఆరోగ్యానికి.. దోసకాయలో విటమిన్ కె ఎక్కువగా ఉంటుంది. ఇది గట్ హెల్త్‌ని మెరుగ్గా ఉంచుతుంది. ఎముకల బలాన్ని పెంచుతుంది. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యాన్నికాపాడుతుంది. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# శీతాకాలం జుట్టు పొడిబారదు..!




చలిగాలులు కారణంగా జుట్టు పొడిబారుతుంటుంది. దీని కారణంగా జుట్టు నిర్జీవంగా మారడం, చిట్లిపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. ఈ సీజన్‌లో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే.. జుట్టు పొడిబారకుండా జాగ్రత్తపడవచ్చు. శీతాకాలం ఉష్ణోగ్రతలు పడిపోవడం చలిగాలుల కారణంగా జుట్టు పొడిబారడం, నిర్జీవంగా మారడం, జుట్టు చిట్లిపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. ఇక పొడి జుట్టు ఉన్న వారి బాధైతే.. ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ సీజన్‌లో హెయిర్ కేర్ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం.

సరిపడా నీళ్లు తాగండి.. శీతాకాలంలో చాలామంది నీళ్లు ఎక్కువగా తాగరు. మీరూ ఇలా చేస్తుంటే.. పెద్ద తప్పు చేస్తునట్లు. ఈ కాలంలో తగినంత నీరు తాగడం చాలా ముఖ్యం. శరీరం హైడ్రేట్‌గా ఉండాటని కి, కణాలు, కణజాలాలలో ఆక్సిజన్ ప్రవాహాన్ని ప్రోత్సహించడానికి, జుట్టు హెల్తీగా ఉండాటనికి, హెయిర్ గ్రోత్‌ను ప్రోత్సహించడానికి సరిపడా నీళ్లు చాలా అవసరం. ఈ సీజన్‌లో జుట్టు పొడిబారకుండా రక్షించుకోవడానికి.. రోజుకు కనీసం 8 గ్లాసుల నీళ్లు తాగాలి.

సీజనల్ ఫుడ్స్ తినండి.. సీజనర్ దొరికే కూరగాయలు, పండ్లు మన రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి, మన శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. ఇవి జుట్టుకు కూడా పోషణ అందించి, ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ సీజన్‌లో దొరికే పండ్లు, కూరగాయలు కచ్చితంగా తీసుకోండి. వీటిలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ మెండుగా ఉంటాయి. ఇవి జుట్టును ఆరోగ్యంగా ఉంచుతాయి. వేయించిన ఆహారానికి దూరంగా ఉండండి.. చలికాలంలో వేడి బజ్జీలు, సమోసాలు ఎక్కువగా లాగించేస్తూ ఉంటారు. చలికాలం మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవడానికి.. వేయించిన ఫుడ్స్‌కు దూరంగా ఉండండి. శీతాకాలం రుచికరమైన వంటకాలను ఆస్వాదించడం ఫర్వాలేదు. ఏదైనా మితంగా తీసుకుంటేనే ఆరోగ్యానికి మంచిదని గుర్తుంచుకోండి. ఏదైనా అధికంగా తీసుకోవడం వల్ల మానవ శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడి పెరుగుతుంది. చర్మం, జుట్టు కణాలకు రక్తం ఆక్సిజన్ సరఫరాకు ఆటంకం కలుగుతుంది. నూనె అప్లై చేయడం మర్చిపోవద్దు.. చలికాలంలో జుట్టుకు ఎంత తరచుగా నూనె పెడితే అంత మంచిది. ఇది జుట్టులోని తేమ శాతం ఎక్కువ సమయం నిలిచి ఉండటానికి సహాయపడుతుంది. ఇది జుట్టు పొడిబారకుండా రక్షిస్తుంది.



# మబందు డైలాగ్‌లతో రీల్స్ తగవన్న అనిల్ రావిపూడి

మన శంకర వర ప్రసాద్ గారు' సినిమాలోని మధుపానం.. ధనాధన్‘ డైలాగ్ ఎంతటి సంచలనం సృష్టించిందో మనందరికీ తెలిసిందే, అయితే ఈ క్రేజ్‌ను చూసి మురిసిపోవాలా లేక ఆందోళన చెందాలా అన్న సందిగ్ధంలో ఉన్నామని అనిల్ రావిపూడి తన మనసులోని మాటను బయటపెట్టారు. చిరంజీవి ఆ డైలాగ్ చెప్పిన తీరుకు అభిమానులు ఫిదా అయ్యారు, అయితే ఆ క్రేజ్‌ను కొందరు నెటిజన్లు, చిన్నారులతో కూడా అలాంటి రీల్స్ చేయించడం ఇబ్బందికరంగా మారింది. దీనిపై అనిల్ రావిపూడి స్పందిస్తూ మన శంకర్ వర ప్రసాద్ గారు (చిరంజీవి) ఎప్పుడూ క్రమశిక్షణకు మారుపేరని, ఆయన సినిమాలోని డైలాగులను తప్పుడు మార్గంలో ప్రచారం చేయవద్దని కోరారు. సినిమా డైలాగులు పేలడం, అవి సోషల్ మీడియాలో ట్రెండ్ అవ్వడం సహజం. కానీ, ఒక మద్యపానానికి సంబంధించిన డైలాగ్ చిన్న పిల్లల నోట రావడం, వారు ఆ బాటిళ్లతో రీల్స్ చేయడం అనేది కాస్త ఆలోచించాల్సిన విషయమని అనిల్ రావిపూడి అభిప్రాయపడ్డారు. ఒక డైలాగ్ హిట్ అయినప్పుడు దాన్ని ఎంజాయ్ చేయడంలో తప్పులేదు. కానీ, అది సమాజానికి, ముఖ్యంగా చిన్నారులకు తప్పుడు సంకేతాలు ఇవ్వకూడదు, ‘మందు బాటిళ్లతోనే రీల్స్ చేయాలా? టీ గ్లాసులతో చేయండి, కాఫీతో చేయండి.. తప్పులేదు. కానీ ఆల్కహాల్ జోలికి వెళ్లకండి‘ అని ఆయన సూచించారు. పిల్లలు ఏం చేస్తున్నారు, ఏ రకమైన వీడియోలు చూసి ప్రభావితం అవుతున్నారు అనేది గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కేవలం సినిమా ప్రమోషన్ల కోసమే కాకుండా, సామాజిక బాధ్యతతో అనిల్ రావిపూడి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు అందరినీ ఆలోచింపజేస్తున్నాయి.




# ఓ క్రైమ్ థ్రిల్లర్ మూవీ చీకటిలో

థియేటర్‌లో వరుస సినిమాలు అలరిస్తున్నా.. కొన్ని చిత్రాలు ఇప్పటికీ నేరుగా ఓటీటీ వేదికల్లో విడుదలవుతూ ఆసక్తిని పెంచుతున్నాయి. శోభిత ధూళిపాళ్ల కీలక పాత్రలో రూపొందిన తాజా చిత్రం ’చీకటిలో..’. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా నేరుగా విడుదలైంది. నెల్లూరు సంధ్య (శోభిత ధూళిపాళ్ల) ఓ వార్తా ఛానల్‌లో యాంకర్. క్రైమ్ కథనాలను ప్రేక్షకులకు ప్రజెంట్ చేస్తూ ఉంటుంది. టీఆర్పీల కోసం కాకుండా వాస్తవాలను వెల్లడించాలన్నది ఆమె అభిమతం. అందుకు విరుద్ధంగా ఛానల్ వ్యవహరిస్తుండటం తో స్నేహితురాలు బాబీతో(అదితి) కలిసి సొంతంగా పాడ్‌కాస్ట్ ఛానల్ పెట్టాలని నిర్ణయించుకుంటుంది. అదే సమయంలో అమర్‌తో (విశ్వదేవ్ రాచకొండ) ప్రేమలో ఉంటుంది. ఇరు కుటుంబాలు పెళ్లి అంగీకరించిన ఆనందంలో ఉండగా.. బాబీ, అతని బాయ్ ఫ్రెండ్ దారుణంగా హత్యకు గురవుతారు. బాబీని అత్యాచారం చేసి చంపేస్తారు. ఆ హత్య చేసింది వాచ్‌మెన్ అని సంధ్య గుర్తించడంతో కేసు క్లోజ్ అయిపోతుంది. అప్పుడే సంధ్యకు గుర్తు తెలియని వ్యక్తి నుంచి ఫోన్ వస్తుంది. తనని పట్టుకోలేక, ఓ అమాయకుడిని బలి పశువును చేశారంటూ అసలు హంతకుడు సంధ్యకు చెబుతాడు. దీంతో పోలీస్ ఆఫీసర్ రాజీవ్ (చైతన్య)తో కలిసి సంధ్య ఇన్వెస్టిగేషన్ మొదలు పెడుతుంది. అలా మొదలైన ఆమె ఇన్వెస్టిగేషన్ ప్రయాణం ఎన్ని మలుపులు తీసుకుంది? పాతికేళ్ల కిందట గోదావరి జిల్లాల్లో జరిగిన హత్యలతో ఈ హత్యకు ఉన్న సంబంధం ఏంటి? వీటి వెనుక ఎవరు ఉన్నారన్నది అసలు కథ. క్రైమ్ మిస్టరీ థ్రిల్లర్లు తెలుగు ప్రేక్షకులకు కొత్తేమీ కాదు. వాటిని ఎంత ఆసక్తికరంగా, ఉత్కంఠతో చూపించామన్న దానిపైనే సినిమా విజయం ఆధారపడి ఉంటుంది. ’చీకటిలో’ మూవీ కోసం దర్శకుడు శరణ్ కొప్పిశెట్టి ఎంచుకున్న కథా వస్తువుకు పాడ్ కాస్ట్ అనే పాయింట్ జోడించి చెప్పడం కొత్తగా ఉంది. అలాగే చివరి వరకూ హంతకుడు ఎవరో తెలియకుండా సన్నివేశాలను రాసుకున్న తీరూ అలరిస్తుంది. అయితే, కథలో ఉన్న కీలక పాయింట్‌ను బలంగా ప్రజెంట్ చేయలేకపోయారు. పాతికేళ్ల కిందటి హత్యాచార ఘటనతో కథను మొదలు పెట్టిన దర్శకుడు.. ఓ క్రైమ్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుడు చూడబోతున్నాడనే హింట్ ఇచ్చేశాడు. టీవీ యాంకర్ నెల్లూరు సంధ్య నేపథ్యం, కుటుంబం, అమర్‌తో ప్రేమ ఇలా ఆమె ప్రపంచాన్ని పరిచయం చేస్తూ కాస్త నెమ్మదిగా కథలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశాడు. ఎప్పుడైతే సంధ్య స్నేహితురాలు బాబీ హత్య జరుగుతుందో.. అప్పుడే అసలు కథ మొదలవుతుంది. ఈ క్రమంలో పోలీస్ ఆఫీసర్ రాజీవ్‌తో కలిసి సంధ్య సాగించే ఇన్వెస్టిగేషన్ నెమ్మదిగా సాగుతుంది. ఇదే తరహాలో మరో జంట హత్యకు గురవడంతో కథ, కథనాలు ఆసక్తికరంగా మారతాయి. స్పెషల్ ఆఫీసర్ ఆనందిని (ఇషా చావ్లా) రంగ ప్రవేశంతో కథలో వేగం పెరుగుతుందని అనుకుంటే.. కొత్తదనమేమీ ఉండదు. సంధ్య ఇన్వెస్టిగేషన్ చేస్తుంటే, ఉన్నతాధికారులు సైతం ఆమెను ఫాలో అవ్వడం ఏమంత ఆసక్తికరంగా అనిపించదు. పైగా పోలీసులు పెట్టిన హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి ’మరో హత్య చేసే లోపు నన్ను పట్టుకోండి’ అంటూ హంతకుడే సవాల్ విసరడం కాస్త హాస్యాస్పదంగా ఉంటుంది. ఆ హత్యల వెనుక కారణం అంత బలమైనదిగా అనిపించదు.

నెల్లూరు సంధ్య పాత్రలో శోభిత ధూళిపాళ్ల న్యాయం చేశారు. చైతన్య, ఇషా చావ్లా, సురేశ్, రవీంద్ర విజయ్, శ్రీనివాస్ వడ్లమాని తమ పాత్రల్లో ఒదిగిపోయారు. సాంకేతికంగా సినిమా బాగుంది. నిడివి కూడా తక్కువే. కథనం నెమ్మదిగా సాగినా.. కథను చివరి వరకూ ఆసక్తికరంగా చూపించడంలో శరణ్ కొప్పిశెట్టి విజయం సాధించారు.



# 37 ఏళ్ల తరవాత రజనీ హిందీ మూవీ విడుదల



ఎఐ సాయంతో కొత్త హంగులతో విడుదలకు సిద్ధం

సాధారణంగా ఒక సినిమా ఆలస్యం అయితే కొన్ని నెలలు లేదా గరిష్ఠంగా రెండు మూడు సంవత్సరాల వరకే ఉంటుంది. కానీ తాజాగా ఓ సినిమా ఏకంగా 37 ఏళ్ల తర్వాత విడుదలకు సిద్ధమవుతుండటం సినీ వర్గాల్లో సంచలనం సృష్టిస్తోంది. ఆ సినిమా మరేదో కాదు.. సూపర్ స్టార్ రజనీకాంత్, బాలీవుడ్ దిగ్గజ నటుడు శత్రుఘ్న సిన్హా హీరోలుగా నటించిన హిందీ చిత్రం ’హమ్ మే షాహెన్ షా కౌన్’. 1989లో తెరకెక్కిన ఈ చిత్రంలో హేమా మాలిని కీలక పాత్రలో నటించారు. అప్పట్లో ఈ సినిమా షూటింగ్ పూర్తయిందని, త్వరలోనే విడుదల చేస్తామని నిర్మాతలు అధికారికంగా ప్రకటించడంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇద్దరు పెద్ద స్టార్స్ కలిసి నటించిన సినిమా కావడంతో, తమిళంలో డబ్బింగ్ చేసి విడుదల చేయాలన్న ఆలోచన కూడా మేకర్స్‌లో ఉన్నట్లు సమాచారం. అయితే నిర్మాణానంతర పనులు చివరి దశలో ఉన్న సమయంలో అనూహ్యంగా ఈ ప్రాజెక్ట్ నిలిచిపోయింది. కారణాలు మాత్రం అధికారికంగా వెల్లడించలేదు. ఆ తర్వాత ఈ సినిమాను మళ్లీ విడుదల చేసే ప్రయత్నాలు పలు సార్లు జరిగినా, అవన్నీ విఫలమయ్యాయి. కాలక్రమేణా దర్శకుడు, నిర్మాతలు మృతి చెందడం, ఆర్థిక సమస్యలు, లీగల్ ఇష్యూలు వంటి కారణాలతో ఈ సినిమా ÷ళ్లకే పరిమితమైంది. దాంతో ఈ సినిమా ఎప్పటికైనా విడుదల అవుతుందన్న ఆశలు పూర్తిగా ఆరిపోయాయి. కాలం గడిచేకొద్దీ ఈ సినిమా గురించి పని చేసిన చాలామంది ఈ లోకాన్ని విడిచిపెట్టారు. మరికొందరు ఉన్నప్పటికీ, అలాంటి సినిమా ఉందన్న విషయాన్నే మరిచిపోయే పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి తరుణంలో అనూహ్యంగా ఈ సినిమా విడుదలపై వార్తలు రావడం ఇప్పుడు బాలీవుడ్‌తో పాటు దక్షిణాది సినీ పరిశ్రమలోనూ చర్చనీయాంశంగా మారింది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. రీల్ ఫార్మాట్‌లో ఉన్న సినిమాను ఇప్పటికే డిజిటల్ ఫార్మాట్‌గా మార్చారని తెలుస్తోంది. అంతేకాదు, సౌండ్ క్వాలిటీ, విజువల్స్ మెరుగుపరచడంతో పాటు, హీరోల పాత్రలను మరింత ఆకర్షణీయంగా చూపించేందుకు ఏఐ టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకువచ్చే బాధ్యతను గతంలో అసోసియేట్ ప్రొడ్యూసర్లుగా పనిచేసిన షబానా, అస్లాం మీర్జా తీసుకున్నట్లు తెలుస్తోంది. అప్పటితో పోల్చితే ఇప్పుడు ఎక్కువ బ్జడెట్ కేటాయించి సినిమాను విడుదల చేయాలనే ఆలోచనలో ఉన్నారట. మరోవైపు రజనీకాంత్, శత్రుఘ్న సిన్హా, హేమా మాలిని నుంచి అవసరమైన అనుమతులు, అలాగే మ్యూజిక్ కాపీరైట్‌కు సంబంధించిన అంశాలపై కూడా లీగల్ చర్చలు జరుగుతున్నట్లు బాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. 37 ఏళ్ల క్రితం షూటింగ్ పూర్తయిన ఈ సినిమా చివరకు 2026 ఏప్రిల్‌లో విడుదల అవుతుందని నిర్మాతలు ధీమాగా చెబుతున్నారు.

# పోటాపోటీగా మళయాళం హీరోల దూకుడు

పాదయాత్ర మూవీని ప్రారంభించిన ముమ్ముట్టి ఎల్ 366 వర్కింగ్ టైటిల్ మూవీలో మోహన్ లాల్ మలయాళ హీరోలు మమ్ముట్టి, మోహన్‌లాల్ వయసుకు తగ్గ పాత్రల్లో వైవిధ్యం ప్రదర్శిస్తూ.. అవకాశాల విషయంలో తగ్గేదే లే అనిపిస్తున్నారు. గత డిసెంబరు ఆఖరిలో వేర్వేరు సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చిన వీరు.. అప్పుడే కొత్త సినిమాలు షురూ చేశారు. ఈ అగ్ర నటుల చిత్రాల షూటింగ్స్ శుక్రవారం ప్రారంభమవడం, పైగా అవి క్రేజీ కాంబినేషన్లతో రూపొందుతుండటం విశేషం.మమ్ముట్టి ప్రధాన పాత్రలో ’పాదయాత్ర’ సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా మొదలైంది. సీనియర్ డైరెక్టర్ అదూర్ గోపాలకృష్ణన్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇదే కాంబినేషన్‌లో గతంలో వచ్చిన ’అనంతరం’, ’మథిలుకళ్’, ’విధేయన్’ సినిమాలు మలయాళ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాదు అవార్డులు అందుకున్నాయి. బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ యాక్టర్, బెస్ట్ ఆడియోగ్రఫీ, బెస్ట్ రీజనల్ ఫిల్మ్ (మలయాళం) విభాగంలో ’మథిలుకళ్’కు జాతీయ పురస్కారాలు దక్కాయి. బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ ఇన్ మలయాళం, బెస్ట్ యాక్టర్ కేటగిరీల్లో ’విధేయన్’ను నేషనల్ అవార్డులు వరించాయి. మూడు దశాబ్దాల తర్వాత మళ్లీ ఈ కాంబో రిపీట్ కావడంతో ఆసక్తి నెలకొంది. ఇప్పటికే తెలుగులో ’యాత్ర’, ’యాత్ర 2’లో మమ్ముట్టి నటించిన సంగతి తెలిసిందే. మరి, పాదయాత్రకు వాటితో సంబంధం ఉందా? కొత్త కథాంశమా?.. తెలియాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే. గతేడాది..’డామినిక్ అండ్ ది లేడీస్ పర్స్’, ’బజూక’, ’కలాంకావల్’ తో మమ్ముట్టి ప్రేక్షకులను పలకరించారు. డిసెంబరు 5న థియేటర్లలో విడుదలైన ’కలాంకావల్’ ప్రస్తుతం ఓటీటీ ’సోనీలివ్’ వేదికగా ఆడియన్స్‌ను థ్రిల్ చేస్తోంది. మోహన్‌లాల్– తరుణ్‌మూర్తి కాంబినేషన్‌లో గతేడాది వచ్చిన ’తుడరుమ్’ బి÷–గగెస్ట్ హిట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. అత్యధిక వసూలు చేసిన మూడో మలయాళ సినిమాగా రికార్డు నెలకొల్పింది. ఇదే కాంబినేషన్‌లో రూపొందుతున్న లేటెస్ట్ మూవీ వర్కింగ్ టైటిల్: ఎల్366 షూటింగ్‌లో మోహన్‌లాల్ పాల్గొన్నారు. సంబంధిత ఫొటోలను మోహన్‌లాల్ షేర్ చేశారు (ఒ366). 2025లో ’తుడరుమ్’తోపాటు ’ఎల్2: ఎంపురాన్’, ’కన్నప్ప’ (అతిథి పాత్ర), ’హృదయపూర్వం’, ’వృషభ’లో కనిపించిన మోహన్‌లాల్.. ’దృశ్యం 3’, ’పేట్రియాట్’లో నటిస్తున్నారు.




# మార్చికి మారిన స్వయంభు మూవీ

కార్తికేయ2తో పాన్ ఇండియా హీరోగా మారిపోయాడు నిఖిల్. కానీ ఆ తర్వాత వేసిన రాంగ్ స్టంప్స్ వల్ల ఇమేజ్ డ్యామేజ్ చేశాయి. 18 పేజెస్ పాజిటివ్ టాక్ తెచ్చుకున్నా పైసల్ రాలేదు. ఇక స్పై, అప్పుడో ఎప్పుడో ఇప్పుడో భారీ డిజాస్టర్స్‌గా నిలవడంతో స్లో అండ్ స్టడీగా మూవీస్ చేస్తున్నాడు. నెక్ట్స్ పీరియాడిక్ వార్ డ్రామా స్వయంభుతో గట్టిగా కొట్టాలని ప్రయత్నిస్తున్నాడు. ఈ సినిమా కోసం గెటప్స్ ఛేంజ్ చేయడమే కాదు దాదాపు రెండేళ్లు ఈ సినిమాకే కమిటయాడు. స్వయంభు 170 రోజుల భారీ షెడ్యూల్ షూట్ కంప్లీట్ చేసుకుని ఈ మధ్యే గుమ్మడికాయ కొట్టేసింది టీం. ఈఏడాది ఫిబ్రవరి13న థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు ఎనౌన్స్ చేశారు. సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్స్. అయితే ఈ సినిమా రిలీజ్ కావడానికి సమయం దగ్గర పడుతున్నా టీం ప్రమోషన్స్ స్టార్ట్ చేయలేదు. జస్ట్ షూట్ కంప్లీటైన వీడియో తప్ప మరో అప్డేట్ లేదు. సంక్రాంతికి పోస్టర్స్ వేసినప్పటికీ.. రిలీజ్ డేట్ మాయం అయ్యింది. స్వయంభును అత్యంత భారీ బ్జడెట్ చిత్రంగా నిర్మిస్తున్నారు ప్రొడ్యూసర్. ఫిబ్రవరిలో స్వయంభు పోస్ట్ పోన్ అవడం పక్క. అయితే నెక్ట్స్ ఏ డేట్ కు వస్తాడనే దానిపై రాకరకలా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అందుతున్న సమాచారం ప్రకారం మార్చి 23 లేదా ఏప్రిల్ 30న రిలీజ్ చేసే ఛాన్సు ఉందని సమాచారం. అటు నిఖిల్ కూడా ఈ సినిమాపై ఎంతో నమ్మకంపెట్టుకున్నాడు. స్వయంభు కోసం చాలా కష్టపడి గుర్రపు స్వారీలు, కత్తి యుద్దలు వంటివి నేర్చుకున్నాడు.




# శశిరేఖ ఫుల్ వీడియో సాంగ్ విడుదల

సంక్రాంతికి విడుదలై, ప్రేక్షకులకు వినోదం పంచిన చిత్రాల్లో ’మన శంకరవరప్రసాద్ గారు’ ఒకటి. చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ మూవీ ఇప్పటికే రూ.300 కోట్ల క్లబ్‌లో చేరింది. ఈ విజయోత్సాహంలో భాగంగా చిత్ర బృందం.. ’శశిరేఖ’ ఫుల్ వీడియో సాంగ్ ను శుక్రవారం విడుదల చేసింది. అనంత శ్రీరామ్ రాసిన ఈ పాటకు భీమ్స్ సంగీతం అందించారు. మధుప్రియతో కలిసి పాట కూడా పాడారు.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.